లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక


లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:312 ఆదివారం 4-1-2026 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# సమష్టిగా ఆలయాన్ని అభివృద్ధి చేద్దాము







**- సమష్టిగా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేద్దాము**
**- గిరి ప్రదక్షిణ మార్గం సాకారం కావాలి**
**- మీరు పనులు మొదలుపెడితే స్వయంగా వచ్చి కరసేవ చేస్తా**
**- ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన టీటీడీకి ధన్యవాదాలు**

కొండగట్టు ,(లక్ష్యం న్యూస్ )

కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ "ఆంజనేయస్వామి అందరి దేవుడు, విశ్వాంతర్యామి. ఆయన ఓ ప్రాంతానికి మాత్రమే దేవుడు కాదు. మా ఇలవేల్పు ఆంజనేయ స్వామి వారికి సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ మార్గాన్ని కూడా సాకారం చేద్దాం. అందరూ పూనుకొని స్వామి వారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేద్దాం" అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. రామభక్తులు అనుకుంటే కానిదంటూ ఏదీ ఉండదని, త్వరలోనే కొండగట్టు ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు స్వామి వారి ఆదేశంగా భావిస్తున్నానని చెప్పారు. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉందన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.35.19 కోట్లతో వసతి సముదాయం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శనివారం శంకుస్థాపనలు చేశారు. 2024 ఎన్నికల ముందు వారాహి యాత్ర ప్రారంభ సమయంలో కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వచ్చినపుడు ఆలయంలో వసతి సముదాయం, దీక్షా మండపం అవసరాన్ని ఆలయ అధికారులు, పండితులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తులు, ఆంజనేయస్వామి మాల ధరించి వస్తున్న స్వాములు పడుతున్న ఇబ్బందులను చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శ్రీ పవన్ కళ్యాణ్ గారి చొరవతో టీటీడీ ధార్మిక మండపాల నిర్మాణాల నిమిత్తం వెచ్చిస్తున్న నిధుల నుంచి రూ.35.19 కోట్లను కొండగట్టు ఆలయంలో సత్రం, దీక్షల విరమణ మండపాలను నిర్మించేలా కేటాయించింది. ఈ నిధులతో మొత్తం 96 గదుల వసతి సముదాయం, 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా అతి పెద్ద మండపం అందుబాటులోకి రానున్నాయి. ఈ పనులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శనివారం శంకుస్థాపన చేశారు. అంతకు ముందు వేదపండితులు శాస్త్రోక్తంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి వారి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "కొండగట్టు స్థానం ఎంత శక్తిమంతమైందంటే తెలంగాణకు పూర్తిస్థాయి రక్షణ, బలంగా మారుతుంది. కొండగట్టు గిరి ప్రదక్షిణకు ప్రయత్నం మొదలుపెట్టండి. నేను స్వయంగా వచ్చి కరసేవ చేసి ఈ కార్యక్రమంలో పాల్గొంటాను. అంతా సమష్టిగా స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలి. చొప్పదండి ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం గారు 2008 నుంచి నాకు తెలుసు. ఉస్మానియాలో ఎన్ఎస్ యూ నాయకుడిగా ఉన్నపుడు, నాతోపాటు కలిసి పనిచేసే వారు. తెలంగాణ ప్రజలు, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తి. నాకు పునర్జన్మనిచ్చిన కొండగట్టు అంజన్నస్వామి వారి దివ్య అనుగ్రహానికి ప్రత్యక్ష సాక్షి సత్యం గారు. నేను గతంలో కొండగట్టు సందర్శించినపుడు అర్చకులు అప్పట్లో సత్రం కావాలని కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వామి వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉన్నాం. ఈ అభివృద్ధి పనులు స్వామి వారి ఆదేశంగా భావిస్తున్నాను. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి టీటీడీ బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉంది." అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, చొప్పదండి ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం, ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రభుత్వ విప్ శ్రీ పిడుగు హరిప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యార్, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ హరీష్, జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్, టీటీడీ బోర్టు మెంబర్లు ఆనందసాయి, మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.సి. ఛైర్మన్ శంకర్ గౌడ్, పోలీస్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా - CMIE నివేదికలో పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెం.1గా నిలవడం గర్వకారణం

**- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, అత్యున్నత విధానాలు, వేగంగా పెట్టుబడుల అనుమతులు పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని తిరిగి నెలకొల్పాయి.**
**- సిఎం చంద్రబాబు విజన్, మంత్రి లోకేష్ బాబు పట్టుదల వల్లే రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు**
**- ఒక్క CII భాగస్వామ్య సదస్సుల్లోనే రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం కూటమి ప్రభుత్వ పాలనా విజయానికి ప్రత్యక్ష నిదర్శనం**
**- పెట్టుబడులు అడ్డుకునేందుకు వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా, భూ కేటాయింపులపై కోర్టులో పిటిషన్‌లు వేసినా పెట్టుబడుల ప్రవాహాన్ని ఆపలేకపోయింది**
**- ప్రజల జీవన ప్రమాణాల పెంపు, సంక్షేమం, వేగంగా రాష్ట్రాభివృద్ధి కోసం అభివృద్ధీ వికేంద్రీకరణ వైపు అడుగులు వేస్తున్నాం**
**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి**

మంగళగిరి,(లక్ష్యం న్యూస్ )



బ్యాంక్ ఆఫ్ బరోడా–CMIE నివేదికలో పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెం.1గా నిలవడం గర్వకారణం అని అన్నారు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన సిఎం చంద్రబాబు విజన్, మంత్రి లోకేష్ పట్టుదల వలన రాష్ట్రానికి ప్రపంచ దిగ్గజ కంపెనీలు వస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రపంచ పారిశ్రామికవేత్తల దృష్టి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌పై నిలిచింది. ఏపీలో పెట్టుబడులు ఒక ప్రవాహంలా వచ్చేస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం రాష్ట్ర నాయకత్వంపై ఏర్పడిన నమ్మకం, విశ్వాసమే. గత ఐదేళ్లలో విధ్వంస పాలనను చూశాం, పరిశ్రమలపై వేధింపులు జరిగాయి, ఫలితంగా రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోయాయి. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారింది. 25 కీలకమైన పారిశ్రామిక విధానాలను ప్రభుత్వం అమలు చేసింది. ఇవి దేశంలోనే అత్యుత్తమమైన పాలసీలుగా గుర్తింపు పొందాయి. తక్కువ ధరలకు భూముల కేటాయింపు, విద్యుత్ రాయితీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా వేగవంతమైన అనుమతులు ఇవ్వడం వంటి చర్యలతో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ప్రభుత్వం తిరిగి సంపాదించింది" అని అన్నారు.వైసీపీ కుయుక్తులకు తలొగ్గని పెట్టుబడిదారులు"పెట్టుబడులను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఎన్నిసార్లు కోర్టులకు వెళ్లినా, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను ఆపలేకపోయారు. రాబోయే 1520 సంవత్సరాల పాటు కూడా ఈ సుస్థిర ప్రభుత్వంపై, ముఖ్యంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంపై ఉన్న విశ్వాసంతోనే పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు వస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి విజన్, యువనేత లోకేష్ బాబు గారి పట్టుదల కలగలిపి దేశవిదేశాల్లోని పరిశ్రమలను ఆకర్షిస్తున్నాయి. మిత్రపక్షాలైన బీజేపీ, జనసేనల సహకారంతో ఏర్పడిన రాజకీయ స్థిరత్వం కూడా పెట్టుబడిదారులకు భరోసా కలిగిస్తోంది. ఈ ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తుందనే నమ్మకంతోనే పెట్టుబడులు ఏపీ వైపు తరలివస్తున్నాయి" అని స్పష్టం చేశారు.దేశంలో సింహభాగం పెట్టుబడులు ఏపీకే తేల్చిన బ్యాంక్ ఆఫ్ బరోడా–జవీ×జుషబ్యాంక్ ఆఫ్ బరోడా జవీ×జు విడుదల చేసిన తాజా వార్షిక నివేదిక ప్రకారం దేశంలో జరిగిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. గత తొమ్మిది నెలల్లో (ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు) అత్యధిక పెట్టుబడులను ఆకర్షించిన రాష్ట్రంగా ఏపీ నిలవడం, తర్వాతి స్థానాల్లో ఒడిశా, మహారాష్ట్రలు ఉండటం మన నాయకత్వంపై పారిశ్రామికవేత్తల్లో ఉన్న విశ్వాసానికి స్పష్టమైన నిదర్శనం. ఇదే కాకుండా గత ఏడాదిలో "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్" అవార్డుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎంపిక కావడం గర్వకారణం. జాతీయ స్థాయి మీడియా కూడా గమనించి ఇచ్చిన ఈ గౌరవం, ఆర్థిక ఇబ్బందుల మధ్య కూడా ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలు ఎంత ప్రభావవంతమైనవో చూపిస్తోంది" అని తెలిపారు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు నిదర్శనంగా నిలిచిన జ×× భాగస్వామ్య సదస్సు"గత నవంబర్‌లో విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా సుమారు రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగాం. యువగళం మేనిఫెస్టోలో చెప్పినట్లు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ఈ పెట్టుబడులు కీలకంగా మారనున్నాయి. స్టెబిలిటీ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్సులు, సింగిల్ విండో విధానం పెట్టుబడిదారుల్లో మరింత నమ్మకాన్ని పెంచాయి. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో నేను కూడా పలువురు పారిశ్రామికవేత్తలను కలిసినప్పుడు,

## సీఎం విదేశీ పర్యటనపై వైసీపీ సైకోలు దుష్ప్రచారం - చైర్మన్ పిల్లి మాణిక్యరావు



**మంగళగిరి, (లక్ష్యం న్యూస్ )**మీడియా సమావేశం.సీఎం విదేశీ పర్యటనపై వైసీపీ సైకో బ్యాచ్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. చంద్రబాబు నాయుడు గారు, లోకేష్ గారు కనిపించట్లేదని, రాష్ట్రాన్ని వదిలేసి వెళ్లిపోయారంటూ వైసీపీ గ్యాంగ్ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ, సునకానందం పొందుతున్నారని ఆయన మండిపడ్డారు. అసలు ప్రజల సమస్యలపై మాట్లాడే దమ్ము లేక, రాజకీయంగా ఖాళీ అయిపోయిన జగన్ రెడ్డి బృందం ఇలా పిచ్చి ప్రచారాలతో

## సావిత్రిబాయి పూలే జయంతి

### చంద్రబాబు, లోకేశ్ నివాళి

మంగళగిరి, (లక్ష్యం న్యూస్ )

దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర సృష్టించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా ఘన నివాళి అర్పించారు. మహిళలను విద్యావంతులుగా చేయాలనే లక్ష్యంతో ఆనాడు సమాజ కట్టుబాట్లను ధిక్కరించి ఆమె చేసిన సాహసం నేటి ఆధునిక మహిళా శక్తికి బలమైన పునాదిగా




## సావిత్రీ బాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం


**తాడేపల్లి (లక్ష్యం న్యూస్ )**

భారతదేశపు తొలి మహిళా గురువు, మహానీయ సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని వైయస్ఆర్‌సీపీ నేతలు కొనియాడారు. మహిళాభ్యుదయం, మహిళా సాధికారత సాధనలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, పార్టీ




ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ అధ్యక్షులు నలమారు చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు నారాయణ మూర్తి, బీసీ సెల్ జనరల్ సెక్రటరీ దస్తగిరితోపాటు పలు పార్టీ విభాగాలనాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే ఆశయాలకు అనుగుణంగానే గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో మాజీ సీఎం వైయస్ జగన్ గారు వినూత్న మార్పులు తీసుకురావడమే కాకుండా మహిళలను ఉన్నత స్థానాల్లో నిలబెట్టి రాజకీయంగా ప్రోత్సహించారని గుర్తు చేశారు. ఆఖరి శ్వాస వరకు కూడా ప్రజా సేవలోనే గడిపిన సావిత్రీ బాయి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. ఎన్నో అవమానాలు, అవరోధాలను దాటుకుని భర్త సహకారంతో మహిళల కోసం విద్యాలయాలు స్థాపించి వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని చెప్పారు

## సావిత్రిబాయి పూలేకు వైయస్ జగన్ నివాళులు



అమరావతి :(లక్ష్యం న్యూస్ )

భారతదేశపు తొలి మహిళా గురువు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. వైయస్ జగన్ ఎక్స్ వేదికగా..మహిళల అభ్యుదయానికి విద్యే నాంది అని దృఢంగా నమ్మి, సమాజపు కట్టుబాట్లను ధైర్యంగా ఎదుర్కొంటూ 1848లోనే పూణేలో దేశంలో తొలి బాలికల పాఠశాలను స్థాపించిన భారతదేశపు తొలి మహిళా గురువు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే గారు. నేడు ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా నివాళులు

# సంపాదకీయం

## కరిగిపోతున్న డ్రీమ్స్..

అగ్రరాజ్యం అమెరికా విదేశీ ఉద్యోగులను తగ్గిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా వెళ్లాలని భావిస్తున్న ప్రయాణికులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చేలా టూరిస్ట్ వీసా ఫీజులను యూఎస్ భారీగా పెంచిందని అన్న వార్తలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి. ఈ నిర్ణయంతో ముఖ్యంగా భారతీయులు, విద్యార్థులు, పర్యాటకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక విదేశీ ఉద్యోగులపై కక్ష గట్టాడు. ముఖ్యంగా భారతీయులను వెళ్లగొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.నూతన సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ మార్పులు అమల్లోకి తీసుకువచ్చినట్లు చెప్తున్నారు. దీని ప్రకారం ఇప్పటివరకు 17 వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లిస్తే, ఇకపై 40వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లించాలి. కానీ ఇందులో కొంత ఉపశమనం ఇచ్చే వార్త కూడా యూఎస్ ప్రభుత్వం చెప్పింది, ఎవరైతే యూఎస్ వెళ్లి తిరిగి చెప్పిన సమయంలోనే తిరిగి వస్తారో వారికి వీసా ఇంటిగ్రిటీ ఫీజుగా వసూలు చేసే 250 డాలర్లు తిరిగి ఇస్తారని చెప్తున్నారు.అయితే యూఎస్ తాజా నిర్ణయం అయిన వీసా ఫీజుల పెంపుతో విదేశీ ప్రయాణ ఖర్చులు మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే విమాన టికెట్లు, హోటల్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో తాజా నిర్ణయం ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా అమెరికాకు టూరిజం, బిజినెస్, కుటుంబ సభ్యుల సందర్శన కోసం వెళ్లే వారికి ఈ నిర్ణయం ఇబ్బందికరంగా మారింది. డాలర్ డ్రీమ్స్! అమెరికాలో ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న పరిస్థితులు.. భారతీయ మిడిల్ క్లాస్ ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయం అందరూ పదేపదే చర్చించుకుంటున్నారు. అయితే.. ఎందుకు ఆందోళన చెందాలి? అనేది ముందుగా మనం ఆలోచించాలి. అమెరికాలో ఉద్యోగాలు ఇక తగ్గిపోతాయనే భయం, అమెరికాకు చేసే ఎగుమతులు మందగిస్తాయనే భయం.. మిగిలిన యావత్ ప్రపంచాన్ని కూడా ఆందోళనకు గురిచేస్తుండవచ్చు. కానీ కొంచెం లోతుగా, భిన్నంగా ఆలోచిస్తే ఇవన్నీ కూడా అర్థం లేని భయాలే అనిపిస్తుంది. అధిక సంపాదన, అధిక లాభాలు.. ఇలా 'అధిక' అనే పదాన్ని పట్టించుకోకపోతే గనుక.. ఇక ఎవ్వరికీ ఏ చింతా లేదు. నిజానికి ఈ భయాలు మనం పరాధీనులుగా మారిపోతున్నామా అనే అనుమానాన్ని మనకు కలిగిస్తున్నాయి. అమెరికాలో చదువులకోసం లక్షలు కాదు కదా.. కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టడానికి మిడిల్ క్లాస్ కూడా సిద్ధమవుతున్నారు. అందరిలోనూ ఇప్పుడు ఆందోళనే.అమెరికాలో పై చదువుల కోసం వెళ్లే వారు నిజంగానే చదువు మీద శ్రద్ధతో వెళుతున్నారా? 'భారత దేశంలో దొరకని నాణ్యమైన విద్య నేర్చుకోవచ్చు' అనే నమ్మకంతో వెళుతున్న వారు ఎందరు? కనీసం ఒక్క శాతం అయినా కేవలం ఇక్కడ నేర్చిన విద్యను మరింత మెరుగుపరుచుకోవడానికి మాత్రమే అమెరికాకు వెళ్లి రావాలని అనుకునే వాళ్లు ఉన్నారా? ఈ ప్రశ్నలకు ఉన్నారని జవాబు చెప్పడం చాలా కష్టం. అమెరికా చదువుల కోసం వెళుతున్న వారిని కదిలిస్తే.. అక్కడి డాలర్ల సంపాదన గురించి.. ఇక్కడకు అక్కడకు సంపాదనలో ఉండే తేడా గురించిన ఆశ కనిపిస్తున్నదే తప్ప.. అక్కడి చదువులు తమను ఎంత పదును పెడుతున్నాయనే చర్చ ఎప్పటికీ ఉండదు.అమెరికాలో చదువుకోవడానికి వెళుతున్న విద్యార్థులు కూడా అన్ని రకాల నిబంధనలను అతిక్రమించి.. చిరుద్యోగాలు, కూలిపనులు చేసుకుంటూ డాలర్లు సంపాదించడానికి వెళ్లిన తొలిరోజునుంచి దృష్టి పెడుతుండడాన్ని కూడా మనం గమనించాలి. ట్రంప్ సుంకాలు విధించినప్పటినుంచి భారత్ నుంచి ప్రధానంగా ఫార్మా, ఆక్వా తదితర రంగాలు ప్రభావితం అవుతాయని అంతా అంచనా వేస్తూ వచ్చారు. ఈ రంగాలు దెబ్బతింటాయని, ఎగుమతులు తగ్గుతాయని, ఆ పరిశ్రమల మీద ఆధారపడిన వేలమంది జీవితాలు గందరగోళంలో పడతాయని రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఈ రంగాలతో సంబంధం లేని, అమెరికా పరిణామాలతో సంబంధంలేని సగటు భారతీయుల వాదన మరోరకంగా వినిపిస్తూ ఉంటుంది.ఆక్వారంగమే తీసుకుందాం. అమెరికా ఎగుమతుల పుణ్యమాని.. వేల ఎకరాల సారవంతమైన పంట భూములు చేపల, రొయ్యల చెరువులుగా మారిపోయాయి. దీని వల్ల.. భూసారం దెబ్బతింటోంది. పర్యావరణానికి అనన్యమైన హాని జరుగుతోంది. భూగర్భజలాలు కూడా నాశనం అవుతున్నాయి. రకరకాల కాలుష్యాలు పెరుగుతున్నాయి. ఇదంతా పర్యావరణ వేత్తలు ఆక్వారంగం విశ్వరూపం గురించి వెలిబుచ్చే ఆవేదనలు. అదేసమయంలో సగటు వ్యక్తుల వాదన ఇంకోటి కూడా ఉంది. మన ఆక్వా ఉత్పత్తుల్లో అత్యంత నాణ్యమైన రొయ్యలను భారతీయ మార్కెట్ కు అస్సలు అందుబాటులో ఉంచకుండా పూర్తిగా ఎగుమతులు చేసేస్తున్నారనేది ఒక వాదన. ఇక్కడి నేలలను నిస్సారం చేస్తున్నారు.. ఇక్కడి వనరులను వాడుకుంటున్నారు.. ఇక్కడి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. అంతా కలిపి వాటిని తినే భాగ్యం మాత్రం విదేశాలకే ఉండాలన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.. అని వారు వాదిస్తున్నారిప్పుడు ఈ సుంకాలు ఆక్వా పరిశ్రమ మీద ప్రభావం చూపిస్తే.. ఆ రంగం తక్కువ నష్టాలతో బయటపడడానికి వేరే ప్రత్యామ్నాయమే లేదా? అనేది ప్రధానంగా ఆలోచించాల్సిన సంగతి. ఇతర దేశాలకు ఎగుమతులు చేసుకుంటే మాత్రమే అధిక లాభాలు దక్కుతాయా? భారతీయ మార్కెట్ ఎప్పటికీ.. తమ నాణ్యమైన రొయ్యలను కొనుగోలు చేసే శక్తితో లేదని వారు అనుకుంటున్నారా? అనేవన్నీ కూడా చర్చకు రావాల్సిన అంశాలే. ఏదిఏమైనప్పటికీ మోడీ చెప్పిన మాట నిజం. ఇతరులమీద ఆధారపడడం అనేదే మనకు అసలైన శత్రువు. రొయ్యల పరిశ్రమకు సంబంధించిన వారు కూడా స్వదేశీ మార్కెట్ ద్వారానే గరిష్టమైన లాభాలు సంపాదించుకోవడం ఎలాగో అన్వేషించగలిగిన నాడు.. ట్రంప్ కాదు కదా.. అంతకంటె బలమైన, అంతకంటె క్రూరమైన ప్రపంచ పాలకుడు మరొకడు అవతరించినా కూడా.. మనల్ని ఎలాంటి ఒత్తిడికి గురిచేయలేడు అనేది వాస్తవం.కొంచెం పచ్చిగా చెప్పుకోవాలంటే.. అక్కడ ఎమ్మె?స్ డిగ్రీ చేయడం అనేది.. అక్కడ ఉద్యోగం దొరకబుచ్చుకోవడం కోసం ఒక సాకు మాత్రమే. ప్రధాన లక్ష్యం.. సంపాదనే. ఆ క్లారిటీ అందరికీ ఉన్నది గనుకనే.. తొలినాటినుంచి సంపాదన మీద దృష్టిపెడుతూ వస్తున్నారు.ఈ క్రమంలో హెచ్?1బీ వీసా నిబంధనలు కఠినతరం చేశారు. వీసా ఫీజు రూ.లక్ష డాలర్లకు పెంచారు. తాజాగా వీసా కేటాయింపు ప్రక్రియలో ర్యాండమ్ లాటరీ వ్యవస్థను మార్చి, వేతనం, నైపుణ్యాల ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించారు. ఈ మార్పులు ఫెడరల్ రిజిస్టర్లో ప్రచురితమయ్యాయి. 2027 ఆర్థిక సంవత్సరం క్యాప్ రిజిస్ట్రేషన్ నుంచి అమలవుతాయి. ఇకపై అధిక వేతనాలు పొందే నిపుణులకు ఎంపిక అవకాశాలు గణనీయంగా పెరుగుతాయిఅమెరికా కార్మిక శాఖ, హెచ్?1బీ ఉద్యోగుల వేతనాలను నాలుగు లెవల్స్గా వర్గీకరించింది.ఎంట్రీ?లెవల్ వర్కర్లు ? ర్యాండమ్ లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొంటారు (ఛాన్స్ 15% తగ్గుతుంది)మధ్యస్థ నైపుణ్యం ? రెండుసార్లు ఎంపిక అవకాశం (31% ఛాన్స్).అధిక నైపుణ్యం ? మూడుసార్లు ప్రవేశం (46% అవకాశం).అత్యధిక వేతనం ? నలుసార్లు లాటరీలో పాల్గొనవచ్చు ( (61% ఎంపిక ఛాన్స్). హెచ్?1బీ/హెచ్?4 అపాయింట్మెంట్ ఆలస్యాలతో భారతీయ వలసదారులు ఇబ్బంది పడుతున్నారు. చట్ట ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించింది. ట్రంప్ పరిపాలన అక్రమ వలసలను అరికట్టి, సరిహద్దులు, పౌరుల భద్రతకు కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.

## బ్యాంక్ ఆఫ్ బరోడా - CMIE నివేదికలో పెట్టుబడుల ఆకర్షణలో

## ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెం.1గా నిలవడం గర్వకారణం

(మొదటిపేజీ తరువాయి )
ప్రభుత్వ విధానాలు మరియు వేగవంతమైన అనుమతులే తమను ఆకర్షించాయని వారు స్పష్టంగా తెలిపారు. ఈరోజు +శీశ్రీస్త్రశ్రీవ, ౧జూ, జశీస్త్రఅఅఓ్ఖత్, =వశ్రీఖుఅఎవ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి. అమరావతిలో దక్షిణాసియాలోనే తొలి క్వాంటం వ్యాలీని నిర్మించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఐబీఎం, టీసీఎస్, ఎల్ & టీ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టులో భాగస్వాములవుతున్నాయి. రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి చెందింది. ఒకప్పుడు పరిశ్రమలు పారిపోయే పరిస్థితి నుంచి, ఈరోజు ఇతర రాష్ట్రాల నుంచి పరిశ్రమలు ఏపీకి తరలివచ్చే పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చాం. కేవలం 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించగలగడం ప్రభుత్వ కృషి, పట్టుదలకు నిదర్శనం" అని అభిప్రాయపడ్డారు.అభివృద్ధి, సంక్షేమం రెండు మాకు ముఖ్యం"సంక్షేమాన్ని అమలు చేస్తూనే, గత పాలకులు చేసిన అప్పులను తీర్చుకుంటూ అభివృద్ధి మార్గంలో రాష్ట్రం ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి గారి 40 ఏళ్ల పరిపాలనా అనుభవం, సమర్థ నాయకత్వం దీనికి బలంగా నిలిచాయి. అధికారులే చెబుతున్నారు వయసులో చిన్నవారైనా, ముఖ్యమంత్రి గారి స్పీడ్ను అందుకోవడం కష్టమని, ప్రతి రోజు ఆయన నుంచి కొత్త ఆలోచనలు నేర్చుకుంటున్నామని. రిన్యూవబుల్ ఎనర్జీ, పవర్, కెమికల్స్, మోటార్స్ వంటి రంగాల్లో తీసుకొచ్చిన సంస్కరణలు పరిశ్రమలకు మరింత ఊతమిచ్చాయి. +శీశ్రీస్త్రశ్రీవ, ధీూజా, చీూజ +తీవవఅ జుఅవతీస్త్రఎ, =వశ్రీఖుఅఎవ దీఱశీ +ఖం, ఱఖ్ఖు జవతీవతీం, ౹ూ×ూ వంటి సంస్థల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ఇందుకు నిదర్శనం. రాబోయే దావోస్ పర్యటనలో కూడా మరిన్ని పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన నేతలే ఈ పెట్టుబడులు అమలైతే ఆంధ్రప్రదేశ్ను ఎవ్వరూ ఆపలేరని అంగీకరించడం విశేషం. ఎవరు ఎంత విమర్శించినా, రాష్ట్ర పురోగతిని ఆపలేరు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్, ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంటర్ప్రెన్యూర్ అనే ముఖ్యమంత్రి గారి కలలు ఇప్పుడు వాస్తవ రూపం దాలుస్తున్నాయి" అని తెలిపారు.బ్యాంక్ ఆఫ్ బరోడా సిఎంఐఈ నివేదికలో దేశంలో అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలవడం మనందరికీ గర్వకారణమని, ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేకంగా అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలి అని మంత్రి ఆకాంక్షించారు.

## సీఎం విదేశీ పర్యటనపై వైసీపీ సైకోలు దుష్ప్రచారం - చైర్మన్ పిల్లి మాణిక్యరావు

(మొదటిపేజీ తరువాయి )
సంతృప్తి పడుతోందన్నారు. చంద్రబాబు నాయుడు గారిపై, లోకేష్ గారిపై, పవన్ కళ్యాణ్ గారిపై చేసే ఆరోపణలు అన్నీ జగన్ రెడ్డి ఫ్రస్ట్రేషన్కు నిదర్శనం. ప్రజల సమస్యలపై నిజంగా పోరాటం చేస్తే ప్రజలు ఆదరిస్తారు. కానీ వైసీపీ నాయకులు అబద్ధాలు, వ్యక్తిగత దూషణలు, కుటుంబాలపై నీచ వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ దిగజారుడు చూపిస్తున్నారు. ఇవన్నీ ప్రజలు పట్టించుకోరన్న సంగతి ఆ సైకో బ్యాచ్ గుర్తుపెట్టుకోవాలన్నారు.చంద్రబాబు నాయుడు గారు 75 ఏళ్ల వయసులో కూడా రోజుకు 18 గంటలు రాష్ట్రం కోసం పనిచేస్తున్న నాయకుడు. జగన్ రెడ్డి విధ్వంస పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను గత 18 నెలల్లో గాడిలో పెట్టేందుకు ఆయన అహర్నిశలు కష్టపడుతున్నారు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి, పాలనా వ్యవస్థల పునరుద్ధరణ ఇవన్నీ ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. 365 రోజులు రాష్ట్రం కోసం పనిచేసే నాయకుడు, నూతన సంవత్సరం సందర్భంగా నాలుగు రోజులు కుటుంబంతో విదేశాలకు వెళ్తే కూడా ఓర్చుకోలేని స్థితిలో వైసీపీ ఉంది. రాజకీయంగా మాట్లాడేందుకు అంశాలు లేక అమరావతి అభివృద్ధి, రోడ్లు, భవనాలు, కోర్టు నిర్మాణాలు, రింగ్ రోడ్, పోలవరం వంటి అసలు విషయాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు.పోలవరం ప్రాజెక్టును టార్గెట్ పెట్టుకుని పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. పెన్షన్ల విషయంలో ఇప్పటివరకు దాదాపు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, ఒకటో తేదీ తెల్లవారుజామునే లబ్ధిదారుల ఇంటికే పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం ఇది. జగన్ హయాంలో 3000 రూపాయల హామీ కూడా సక్రమంగా ఇవ్వలేకపోయారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ఎంపీలకు కూడా అపాయింట్మెంట్ లేని పరిస్థితి. అదే ఇప్పుడు పోలీస్ నోటీసులు ఎదుర్కొంటున్న వ్యక్తులకు అపాయింట్మెంట్లు ఇచ్చే స్థితిలో ఉన్నారు. ఇది వైసీపీ రాజకీయాల అసలు రూపం.చంద్రబాబు నాయుడు గారు విదేశాల్లో ఉన్నప్పటికీ రాష్ట్రంపై నిరంతర సమీక్ష చేస్తున్నారు. రైతుల భూములపై రాజముద్రతో పాసుపుస్తకాలు అందించి భూ హక్కులకు భరోసా కల్పించారు. జగన్ రెడ్డి హయాంలో తాతముత్తాతల భూములపై సైకో బొమ్మలు వేసి రైతులను భయపెట్టారు. అందుకే ప్రజలు ఒక్క దెబ్బతో వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారు. 22–ూ భూముల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొంది. రైతులు సాగు చేసుకుంటూ జీవిస్తున్న భూములకు విముక్తి కల్పించి, భూ హక్కులకు భరోసా ఇచ్చింది ఈ ప్రభుత్వం. ఇది నాయకత్వ బాధ్యత అంటే ఏమిటో చూపిస్తోంది.రాష్ట్రంపై ప్రేమ, ప్రజలపై బాధ్యత, అభివృద్ధిపై ఆకాంక్ష ఉన్న నాయకత్వం చంద్రబాబు నాయుడు గారు, లోకేష్ గారు, పవన్ కళ్యాణ్ గారిదే. పిచ్చి ప్రెస్ మీట్లు, పిచ్చి ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే రోజులు ముగిశాయి. 2025లో వ్యవస్థలను గాడిలో పెట్టిన ప్రభుత్వం, 2026లో మరింత ఉత్సాహంతో అభివృద్ధి, సంక్షేమాన్ని రెట్టింపు చేయడానికి సిద్ధంగా ఉంది. చంద్రబాబు నాయుడు గారు కనిపించట్లేదని మాట్లాడే వాళ్లకు స్పష్టంగా చెబుతున్నాం రేపు ఆయన పార్టీ కార్యాలయంలో ఉంటారు, లోకేష్ గారు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రజలకు నాయకత్వంపై నమ్మకం ఉంది. వైసీపీ దుష్ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించడానికి సిద్ధంగా ఉన్నారని మాణిక్యరావు అన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి

(మొదటిపేజీ తరువాయి )
నిలిచిందని పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం మహిళల విద్యకే పరిమితం కాకుండా, పురుషులకన్నా మిన్నగా అవకాశాలను సద్వినియోగం చేసుకునే స్థాయికి మహిళలను తీసుకొచ్చిందని సిఎం తెలిపారు. ఆమె చూపిన దారిలోనే నేటి మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని అభిప్రాయపడ్డారు. సమాజంలో సగభాగమైన మహిళల విద్యాభివృద్ధిలో సావిత్రిబాయి పూలే కీలక పాత్ర పోషించారని సీఎం గుర్తు చేశారు. అందుకే ఆధునిక మహిళలు ఆమెకు సదా కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా విద్యకు వెలుగులు నింపిన సావిత్రిబాయి పూలేకు మరోసారి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ట్వీట్లో తెలిపారు.దేశ మొట్టమొదటి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే .. లోకేశ్సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే మన దేశ మొట్టమొదటి మహిళా టీచర్ అని, స్త్రీ విద్య, హక్కుల సాధన కోసం జీవితాంతం కృషిచేశారని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిని సమాజ మార్పునకు శక్తిమంతమైన సాధనంగా భావించారన్నారు. సామాజిక వ్యతిరేకత, అవమానాలు ఎదురైనా బాలికల విద్య కోసం ధైర్యంగా ముందుకు సాగారని, నేటి మహిళా ఉపాధ్యాయులకు ఆమె మార్గదర్శి అనీ అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి అని లోకేశ్ పేర్కొన్నారు.

## విద్యా దీపాన్ని వెలిగించిన విప్లవ మూర్తి సావిత్రీబాయి పూలే:-పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం.గోవింద నాయక్

**- విద్యను ఒక ప్రాథమిక హక్కుగా గుర్తించిన ప్రథమ మహిళ సావిత్రిబాయి పూలే.**
**- ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం.**
**- చిత్రపటానికి పూలదండలతో ఘన నివాళులర్పించిన రాష్ట్ర గిరిజన సంఘం, గిరిజన సమైక్య సంఘం నాయకులు.**




**చిలకలూరిపేట జనవరి - 03 (లక్ష్యం న్యూస్ ):-** భారత సమాజంలోని 19 వ శతాబ్దములో మహిళల పట్ల అత్యంత కఠినంగా ఉండేది. స్త్రీ ఒక స్వతంత్ర వ్యక్తి కాదు, కేవలం కుటుంబ గౌరవ చిహ్నంగా మాత్రమే పరిగణించబడేది. చదువు స్త్రీకి స్వేచ్ఛను ఇస్తుందనీ, ఆ స్వేచ్ఛ వ్యవస్థకు ప్రమాదమనీ ఆనాటి పురుషాధిక్య సమాజం భయపడింది. అటు వంటి చీకటి కాలంలో సావిత్రీబాయి పూలే విద్యా దీపాన్ని వెలిగించిన విప్లవ మూర్తి అని నాయకులు కొనియాడారు. నరసరావుపేట లోని రెడ్డి నగర్ లో గల పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నందు సావిత్రిబాయి పూలే కార్యక్రమం శనివారం అత్యంత ఘనంగా జరిగింది. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం.గోవింద నాయక్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యను ఒక ప్రాథమిక హక్కుగా ఆమె గుర్తించారు. ఇది కేవలం వ్యక్తి గత పోరాటం కాదు, వ్యవస్థ మూలాలను కుదిపేసిన చర్యగా అభి వర్ణించారు. వ లు వు రు నా య కు లు మాట్లాడుతూ1848లో పుణెలో తొలి బాలికల పాఠశాల ప్రారంభించినప్పుడు సావిత్రీ బాయిపై దాడులు, అవమానాలు జరిగాయి. అయినా మొక్కవోని దీక్షతో ఆమె ముందడుగు వేశారన్నారు. భర్త జ్యోతీరావు–సావిత్రీబాయిల బంధం కేవలం దాంప త్యమే కాదు.. అది సామాజిక మార్పు కోసం సాగిన ఒక సహపోరాటం అన్నారు.ప్రస్తుత రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువ లను... రాజ్యాంగం రాకముందే పూలే దంపతులు ఆచ రణలో చూపారు. ఆమె అద్భుతంగా కవిత్వంలు రాస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. స్త్రీలు తమ అనుభవాలను రాయాలనీ, ప్రశ్నించాలనీ ఆమె ఆనాడే చాటిచెప్పారు.విద్య కేవలం ఉపాధి కోసం మాత్రమే కాదు, అది సమాజ మార్పునకు పునాది అని నమ్మిన సావిత్రీబాయి బాటలో, ఏపీలో ఒక సామాజిక విప్లవం ఆరంభము కావాలన్నారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారంటే దానికి పునాది సావిత్రీబాయి పూలే లాంటివారే కారణం అన్నారు. విద్యా సంస్కరణల ద్వారా ఆమె ఆశయాలను ఆచ రణలో పెట్టడమే ఆమెకు నిజమైన నివాళి. ఆమె జీవితం ఒక ముగిసిపోయిన అధ్యాయం కాదు, అది నిరంతరం కొనసాగే సామాజిక పాఠం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోట నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్,నాయకులు బి.రాంబాబు నాయక్, గీత కులాల సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు గౌడ్, పోలగాని వెంకటేష్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, తోపాటు పలువురు ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి మహిళా నాయకురాలు ను పరామర్శించిన:- ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,జనవరి - 03 (లక్ష్యం న్యూస్ ):-** తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు వంజ సువార్త గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తూర్పు మాలపల్లె లోని వారి గృహానికి వెళ్లి ఆమెఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని, ఆమెని పరామర్శించారు.కార్యక్రమం వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ ల ద్వారా రైతులకు పురుగుమందు పిచికారి ప్రదర్శన కార్యక్రమం




**వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ).**

**యడ్లపాడు, జనవరి-03 (లక్ష్యం న్యూస్ ) :-** మండలంలోని తుర్లపాడు గ్రామ పరిధిలో రైతు ఈదర వీర శంకర్రావు మొక్కజొన్న పొలంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి సౌజన్యంతో రైతులకు డ్రోన్ ద్వారా పురుగుమందు పిచికారి విధానం గురించి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించడం జరిగినది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో కూడా రోజురోజుకీ అభివృద్ధి చెందుతుంది నిత్యం జరుగుతున్న పరిశోధనల ఫలితంగా కొత్త కొత్త ఆవిష్కరణలు, యంత్ర పరికరములు వినియోగదారులకు అందుబాటులో వస్తున్నాయి. ఇలాంటి ఆవిష్కరణలో భాగంగా డ్రోన్ల వినియోగంతో పురుగుమందులు, అలాగే నీటిలో కరిగే ఎరువుల పిచికారికి ఎంతో దోహదపడుతుంది. ముఖ్యంగా కొన్ని పంటలలో కొంత ఎత్తు పెరిగిన తర్వాత పురుగు మందులు పిచికారి చాలా కష్టతరం అవుతుంది. ముఖ్యంగా మొక్కజొన్న, కంది వంటి పంటలలో మొక్కలు ఎత్తుగా పెరగటం, వరి దమ్ము చేసిన పొలంలో పిచికారి కష్టతరమవుతుంది. ఇటువంటి సమయంలో డ్రోన్లతో పిచికారి చేయటం వల్ల పురుగులను సమర్ధవంతంగా నియంత్రించడంలో దోహదపడుతుంది. అంతేకాకుండా డ్రోన్ తో పిచికారి అనేది తక్కువ ఖర్చుతో కూడుకున్నది మరియు 90 శాతం నీరు మరియు 95% సమయం ఆదా చేయవచ్చును. డ్రోన్ తో పిచికారి చేయటం వల్ల మొక్క అంతా పూర్తిగా తడుస్తుంది.ప్రస్తుతం మండలంలో మూడు డ్రోన్లను వ్యవసాయ శాఖ సబ్సిడీపై రైతులకు అందజేసింది. డ్రోన్లతో పిచికారి చేయడానికి తప్పనిసరిగా శిక్షణ పొంది ఉండాలి. కావున రైతు సోదరులు డ్రోన్ల వినియోగం అంది పుచ్చుకొని పురుగుమందుల పిచ్చి కారి ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, సమయాన్ని ఆదా చేసుకొని కష్టతరమైన పిచికారిని కూడా సులభతరంగా చేసుకోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.కార్యక్రమంలో రైతు ఈదర వీర శంకర్ రావు, ప్రగతి కిసాన్ డ్రోన్ గ్రూపు, సొలస డ్రోన్ పైలెట్ కుంభ వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయలక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు, జనవరి 3 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 5వ తేదీన గుంటూరు రానున్ననేపథ్యంలో పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభల చివరి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో శ్రీ సత్య సాయి స్పిరిట్యుయల్ ట్రస్ట్ లో పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ హనుమంతు, డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్, తహసిల్దార్ సుభాని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఆర్ అండ్ బి పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, ఎస్పీ



**గుంటూరు జనవరి 3 (లక్ష్యం న్యూస్)**

లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీలో శనివారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న 3వ ప్రపంచ తెలుగు మహా సభల ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారత దేశ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లాకలెక్టర్ అన్సార్ యా ,ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపీఎస్ న్యాయమూర్తినీమర్యాదపూర్వకంగా కలసి, మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారీయా IAS , సారస్వత పరిషత్తు అధ్యక్షులు శ్రీ గజల్ శ్రీనివాస్ , ఇతర ప్రముఖులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే కు నివాళులు అర్పించిన కోలికపూడి పూడి.



**లక్ష్యం న్యూస్ ప్రతినిధి: తిరువూరు**

**డిసెంబర్ 3.**

తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యుడు వారి కార్యాలయం నందు సావిత్రిబాయి పూలే 195 జయంతి కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు . సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయాగావ్ అనే గ్రామంలో రైతు కుటుంబంలో సావిత్రిబాయి పూలే జన్మించారని గుర్తు చేసిన గౌరవ శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు .సావిత్రిబాయి పూలే గారు (1831-1897) ఆధునిక భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘ సంస్కర్త మరియు కవయిత్రిగా ఆమె భర్త జ్యోతిబా పూలే కలిసి భారతదేశంలో ముఖ్యంగా అట్టడుగు వర్గాల మహిళల విద్య మరియు అభ్యున్నతి కోసం పోరాడారని,లి1848లో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి, కుల, లింగ వివక్షపై పోరాడిన మార్గదర్శకురాలని గుర్తు చేసిన శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు .కుల, లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారని, విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని భర్త జ్యోతిభా పూలే కలిసి 52 పాఠశాలలను స్థాపించారని, ముఖ్యంగా దళిత మరియు మహిళా విద్య కోసం కృషి చేశారు అని శాసనసభ్యు డు కొలికపూడి శ్రీనివాసరావు కొనియాడారు... ఈ కార్యక్రమంలో మహిళ ఉద్యోగస్తులు, బీసీ నాయకులు, పట్టణ పార్టీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వేమిరెడ్డి దంపతులు,ఎమ్మెల్యే విజయశ్రీ లను సన్మానించిన టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి.



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట) జనవరి-03**

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీలను తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి ఘనంగా సన్మానించారు. శనివారం సూళ్లూరుపేట శ్రీ చెంగాళమ్మ ఆలయంలోవైభవంగా జరిగిన చండీయాగంలో ఎంపీ వేమిరెడ్డి దంపతులు,ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,డాక్టర్ నెలవల విజయ శ్రీ లను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి దంపతులు,ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ లకు టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి శాలవాలు కప్పి,సన్మానించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీ చెంగాలమ్మ ఆలయ అన్నదాన ట్రస్ట్ కు ఆరు లక్షల రూపాయల చెక్కును ఆలయ ఈవోకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వినతి మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గం లో సెంట్రల్ లైటింగ్,వాటర్ ప్లాంట్లు,అందులకు కంటి అద్దాల పంపిణీ కి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కనపర్తి శ్రీనివాసరావు పరామర్శించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.



**లక్ష్యం న్యూస్ ప్రతినిధి: రెడ్డిగూడెం,**

**డిసెంబర్ 3:**

రెడ్డిగూడెం మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కనపర్తి శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం రెడ్డిగూడెం గ్రామంలోని శ్రీనివాసరావు నివాసానికి శనివారం వెళ్లి ఆయన్ని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. వైద్యుల సలహా మేరకు తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్పీ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా తాటి, గుడిపాటి..

**మంగళగిరి జనవరి 03 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అసోసియేషన్ కార్యదర్శి పదవికి ఎన్నికలు జరగగా, మిగతా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అసోసియేషన్ అధ్యక్షునిగా తాటి కృష్ణారావు నాయుడు, ఉపాధ్యక్షులు యు పెద్దిరాజు, కార్యదర్శి గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎమ్మెస్ కే శ్రీధర్, సహాయ కార్యదర్శి తుకారం, కోశాధికారి ఎస్ శివ శంకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పీ జనార్దనరావు, ఏ భాస్కరరెడ్డి, రంగారెడ్డి, సీహెచ్ సాంబశివరావు లతో కమిటీ ఎన్నికయింది. కార్యదర్శిగా చిన్న తిరుపతి నాయుడు గెలుపు..అసోసియేషన్ కార్యాలయంలో ఉదయం అసోసియేషన్ కార్యదర్శి పదవికి ఎన్నిక జరిగింది. పోటీలో గుడిపాటి చిన్న తిరుపతి





నాయుడు, వీకే గోవర్ధనరావు పోటీపడ్డారు. పోటీలో చిన్న తిరుపతి నాయుడు గెలుపొందినట్టు ప్రకటించారు. మొత్తం 138 ఓట్లుకు గాను 118 ఓట్లు పోలయ్యాయి. చిన్న తిరుపతి నాయుడుకు 78 ఓట్లు, గోవర్ధనరావుకు 36 ఓట్లు, నాలుగు చెల్లని ఓట్లు పోలయ్యాయి. దీంతో చిన్న తిరుపతి నాయుడు గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన వారు మూడు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారన్నారు. ఎన్నికల అధికారులుగా ఏపీఎస్పీ రిటైర్డ్ పోలీస్ అధికారులు కే రంగయ్య, పీ వీరయ్య, ఏకే అరవిందన్ వ్యవహరించారు. అనంతరం కార్యదర్శిగా గెలుపొందిన చిన్న తిరుపతి నాయుడు మాట్లాడుతూ తమపై నమ్మకంతో గెలిపించిన అసోసియేషన్ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు సారధ్యంలో అందరిని కలుపుకొని పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కు, అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తిరుపతి నాయుడు అన్నారు.

# మత్తురహిత సమాజం దిశగా అడుగులు

**- మత్తు పదార్థాల నివారణకు ఖాజాలో కార్డన్ సెర్చ్**

**- గంజాయి నిర్మూలనకు ప్రజలతో పోలీసుల సంకల్పం ప్రతిజ్ఞ**

**మంగళగిరి జనవరి 03 ( లక్ష్యం న్యూస్)**

యువత భవిష్యత్తే లక్ష్యంగంజాయిలేని జిల్లాగా గుంటూరు రూపకల్పనే లక్ష్యం ఖాజా గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్‌నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణగంజాయి సహా అన్ని రకాల మత్తు పదార్థాల నుంచి సమాజాన్ని విముక్తం చేయడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీసు శాఖ దృఢ చర్యలు చేపడుతోందని నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. శనివారం మంగళగిరి మండలం ఖాజా గ్రామంలో విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన ధృవపత్రాలు లేని 58 వాహనాలను సీజ్ చేసినట్లు డి.ఎస్.పి మురళీకృష్ణ తెలిపారు...గంజాయి వినియోగం, అక్రమ రవాణా, నిల్వలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తరిస్తున్నాయన్న సమాచారం నేపథ్యంలో ముందస్తు నివారణ చర్యలుగా ఈ తనిఖీలు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాన్ని పూర్తిగా కార్డన్ చేసి, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు, వాహనాలను సమగ్రంగా తనిఖీ చేశారు. గతంలో నేర చరిత్ర ఉన్నవారు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్నవారిపై ప్రత్యేకంగా దృష్టి సారించి వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, గంజాయి సహా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, కుటుంబాల్లో కలహాలు పెరుగుతాయని, సమాజంలో నేరాలు అధికమవుతాయని అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువతను సరైన మార్గంలో నడిపించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని డీఎస్పీ స్పష్టం చేశారు.గంజాయి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్న డీఎస్పీ మురళీకృష్ణ, గ్రామస్తుల చేత 'గంజాయి వద్దు' అనే సంకల్ప



ప్రతిజ్ఞ చేయించారు. అనుమానాస్పద కార్యకలాపాలు, గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు..గంజాయి నిర్మూలనలో భాగంగా ఇలాంటి కార్డన్ అండ్ సెర్చ్‌లు, ఆకస్మిక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని డీఎస్పీ మురళీకృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి గ్రామీణ సిఐ ఏవీ బ్రహ్మం, పట్టణ సీఐ వీరాస్వామి, గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్, నార్త్ సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల ఫార్మసీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు


**మంగళగిరి జనవరి 03 ( లక్ష్యం న్యూస్)**

నిర్మల ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా పథకం (NSS) మరియు సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ & చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమం ప్రారంభంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించి ప్రార్థన గీతంతో వేడుకలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను, ఆమె చేసిన విద్యా సేవలు మరియు మహిళా విద్యకు అందించిన ప్రాధాన్యతను ప్రతిబింబించేలా నాటక రూపంలో ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే గొప్పతనాన్ని వివరిస్తూ ఉత్తమంగా ప్రదర్శన చేసిన విద్యార్థులకు సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ & చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి నిర్మల జ్యోతి ప్రసంగిస్తూ, సావిత్రిబాయి పూలే గారు బాలికల విద్య కోసం చేసిన పోరాటం నేటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని, విద్య ద్వారానే సమానత్వం మరియు సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి పాముల రెడ్డి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే గారు వేసిన



మహిళా విద్యా పునాదులే నేటి సమాజ పురోగతికి మార్గదర్శకమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సేవాభావం, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ & చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు డా. గూడూరు సీతామహాలక్ష్మి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ట్రస్ట్ సేవలపై జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు మాట్లాడుతూ, డా. గూడూరు సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు, ముఖ్యంగా తల్లిదండ్రులను కోల్పోయినవారికి లేదా ఒకే తల్లిదండ్రితో జీవనం సాగిస్తున్న విద్యార్థులకు విద్య కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. విద్యార్థుల మనోధైర్యాన్ని పెంపొందిస్తూ, విద్యతోనే భవిష్యత్తు మార్పు సాధ్యమని ప్రేరణనిచ్చే విధంగా ట్రస్ట్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి కార్యక్రమ సమన్వయకర్తలుగా పి. నివేదిత స్ఫూర్తి, సి హెచ్ నాగేశ్వరరావు, ఎం. రవి సమర్థవంతంగా వ్యవహరించారు. అధ్యాపకులు, విద్యార్థులు, NSS వాలంటీర్లు పాల్గొని సావిత్రిబాయి పూలే గారి సేవలను స్మరించుకున్నారు.

## సంక్రాంతికి కోడి పందాలు ఆగేనా తగ్గేదే లేదు అంటున్న పందెపు రాయుళ్లు









**- ఈసారైనా కోడిపందెపరాయుళ్లపై పోలీసుల పైచెయ్యి సాధిస్తారా**

**- లేక మూడు రోజులు వదిలేస్తారా**

**- అనేది ప్రధాన చర్చనీయాంశం గా మారింది**

**మచిలీపట్నం జనవరి 3 లక్ష్యం న్యూస్**

ప్రతి సంవత్సరం సంక్రాంతి వస్తుందంటే వారం రోజుల ముందు నుండి పోలీసులు హడావుడి అన్ని ప్రాంతాలలో కనిపిస్తుంది. ఎక్కడ కూడా కోడిపందాలు పేకాట శిబిరాలు నిర్వహించరాదని నిర్వహిస్తే చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం కోడికి కత్తులు కట్టే వాళ్ళని పందెపు రాయుళ్లను అదుపులో కి తీసుకుని బైండవర్ చేయడం అందరూ చూస్తూనే ఉంటున్నాం అంతేకాకుండా సంక్రాంతి పండుగ మూడు రోజులు కనీసం ఆ ప్రాంతం వైపు పోలీస్ కన్నెత్తి చూడని పరిస్థితి ఎవరైనా కోడిపందాలు పేకాట శిబిరాలు నిర్వహిస్తున్న సమాచారాన్ని పోలీసులకు అందించే ప్రయత్నం చేసిన ఉపయోగం లేని పరిస్థితి దీంతో పెద్ద ఎత్తున కోడిపందాలు పేకాట శిబిరాలు నిర్వహించడం కోట్లల్లో పందాలు జరగడం తెలిసిం దే కానీ పండుగ మూడు రోజులు పోలీసులు అటువైపు కన్నెత్తి చూడకపోవడానికి కారణం ఏమిటనేది అర్థం కాని ప్రశ్నగా మారుతుంది కోడిపందాలు పేకాట శిబిరాలు నిర్వహించడమే కాకుండా అక్కడే తినటానికి తాగడానికి సమకూర్చడంతో కొన్నిచోట్ల ఘర్షణ చోటు చేసుకోవడం జరుగుతుంది ఇదంతా రాజకీయ పలుకుబడి కారణమా లేక మరేమైనా ఉన్నదో అర్థం కాని పరిస్థితి కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జిల్లా ఎస్పీ కార్యాలయం ఉండడంతో పోలీస్ యంత్రాంగం మొత్తం అక్కడే ఉంటుంది కానీ అక్కడ మచిలీపట్నంలోనే అనుమతులు లేకుండా కోడిపందాలు పేకాట శిబిరాలు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పెద్ద ఎత్తున నిర్వహించడం గమనార్హం అలాగే అవనిగడ్డ లో డిఎస్పి కార్యాలయానికి అతి సమీపంలో పెద్ద ఎత్తున కోడి పందాలు నిర్వహించడం ఇది ప్రధా చర్చనీయాంశముగా మారింది మరలా ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడ కోడిపందాలు పేకాట శిబిరాలు నిర్వహించరాదని ఎలాంటి అనుమతులు లేవని అనుమతి లేకుండా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ హెచ్చరించడం జరుగుతుంది అంతేకాకుండా గత సంవత్సరం కోడిపందాలు నిర్వహించిన ప్రాంతంలో హెచ్చరిక బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నారు అన్ని ప్రాంతాల నుండి కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ హెచ్చరిస్తూ పత్రిక ప్రకటనలు గుప్పిస్తున్నారు ఈ సంవత్సరమైనా సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు ఎక్కడ జరగకుండా చర్య పోలీసులు తీసుకుంటారా లేక ఆ మూడు రోజులు వదిలేస్తారా అనేది ప్రధాన చర్చ ప్రజల్లో జరుగుతుంది ఏది ఏమైనా పోలీస్ చర్య ఎలా ఉంటుందో వేచి చూద్దాం

# కాకాని శివయ్యకి అన్నాభిషేకం మహా రుద్రాభిషేకము





**పెదకాకాని, జనవరి 3. లక్ష్యం న్యూస్:**
పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శనివారం ఆరుద్రోత్సవము సందర్భముగా శ్రీ వారికి విశేష ద్రవ్యములతో మహన్యాసపూర్వక మహా రుద్రాభిషేకము మరియు 108 కేజీల అన్నముతో అన్నసూక్త పూర్వక అన్నాభిషేకము అర్చకస్వాములు నిర్వహించినారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి విశేష అలంకరణలో భక్తులు దర్శించుకున్నారు. శివముక్కోటి సందర్భముగా తెల్లవారుజామున ఉత్తరద్వార దర్శనముగా భక్తులు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరము ప్రత్యేకముగా పూల అలంకణ చేసిన వాహనముపై శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము నంది వాహనము మీద బ్యాండ్ మరియు సన్నాయి మేళతాళముల మధ్య పెదకాకాని పుర వీధులలో అత్యంత వెంభవోపేతముగా గ్రామోత్సవము నిర్వహించినారు. గ్రామోత్సవము నందు భక్తులకు పులిహోర, చక్రపోంగలి, దధ్యోజనం ప్రసాదములు పంపిణీ చేసినట్లు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. అన్నప్రసాద భవనము నందు భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారి అన్నప్రసాదము స్వీకరించినారు. పెదకాకాని గ్రామ ప్రజలు, భక్తులు నంది వాహనముపై శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవమును అత్యంత భక్తి శ్రద్ధలతో తిలకించి శ్రీ స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులెఎనారని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు.

# యల్.బి.ఆర్.సి.ఇలో ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్ ప్రారంభం








**మైలవరం, జనవరి 3: ( లక్ష్యం ప్రతినిధి):**
స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ స్త్రకళాశాలలో శనివారం నాడు ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్ ను ప్రభాస భారతీయులు డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హైదరాబాదులోని పెన్నెంట్ టెక్నాలజీస్ హెడ్ ఆఫ్ కంప్లైన్స్ దాట్ల రవివర్మ, మానేజ్మెంట్ ట్రస్టీ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి, కో–ఫౌండర్ అండ్ హానరరీ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రసాద రెడ్డి, ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐడియా ల్యాబ్ అనేది విద్యార్థులు, అధ్యాపకులలో సృజనాత్మకతను, ఆవిష్కరణలను, వ్యవస్థాపకతను పెంపొందించేందుకు రూపొందించబడిన కేంద్రం అని, ఇది ఆలోచనలను నిజ జీవిత నమూనాలుగా మార్చడానికి త్రీడీ ప్రింటర్లు, లేజర్ కట్టర్లు వంటి అధునాతన టూల్స్ అందిస్తుందన్నారు. ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ, థియరీతో పాటు ప్రాక్టికల్ అనుభవాన్ని, మెంటర్షిప్ అందించి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా సాంకేతికతను చేరువ చేస్తుందని తెలిపారు. విద్యార్థి దశలోనే ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా కావల్సిన శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని అన్ని అంశాల యందు నైపుణ్యతను మెరుగుపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి వివిధ విభాగాధిపతులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యనే ఆయుధంగా సావిత్రిబాయి పూలే - ఎమ్మెల్యే కొండయ్య




**చీరాల జనవరి 3 లక్ష్యం న్యూస్**
విద్యనే ఆయుధంగా మలచి మహిళా లోకానికి వెలుగులు నింపిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య అన్నారు.శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూవిద్యతో మహిళలకు విముక్తి దీపం వెలిగించిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అన్నారు.భారతదేశ సామాజిక చరిత్రలో ఆమె చేసిన విప్లవాత్మక పోరాటాన్ని స్మరించుకోవడం ప్రతి పౌరుడు ముఖ్యంగా మహిళలు గుర్తించుకోవాలన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం, మానవత్వం కోసం ఆమె సాగించిన పోరాటం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు.స్త్రీ అంటే ఓ నీడ కాదుడ ఓ సృష్టికర్త అనే భావనను తన రచనలు, జీవితం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన తొలి రచయిత్రి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు.నాడు సావిత్రిబాయి వెలిగించిన "విద్యే విముక్తి మార్గం" అనే దీపం నేటికీ సమాజాన్ని వెలుగులోకి నడిపిస్తోందన్నారు.మహిళ చేతిలో పుస్తకాన్ని పెట్టి, విద్యనే ఆయుధంగా అందించిన మహనీయురాలనీ, ఆకాలంలో మహిళా విద్యపై ఉన్న అపోహలను, అణచివేతలను ఎదుర్కొంటూ ఆమె చేసిన పోరాటం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని తెలిపారు. ఇంతే కాకభర్త జ్యోతిరావు పూలేతో కలిసి దేశంలో తొలి బాలికల పాఠశాలను స్థాపించి, మహిళా విద్యకు బాటలు వేసిన గొప్ప సంస్కర్త సావిత్రిబాయినీసమాజంలోని అసమానతలను ప్రశ్నించేందుకు కలాన్ని ఆయుధంగా మలిచిన తొలి కవయిత్రిగా ఆమె స్థానం విశిష్టమన్నారు. మానవత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిన సావిత్రిబాయి పూలే, విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం అంకితమయ్యారని తెలిపారు.ఆమె ఆశయాలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తూ, రేపటి సమ సమాజ నిర్మాణానికి దిశానిర్దేశం చేస్తున్నాయనీ, అటువంటి మహనీయులను స్మరించుకోవటం ప్రతి మనిషి కనీస కర్తవ్యం అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్ మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు వెంకట సురేష్, ఇంకా తెల్రబోలు నాగేశ్వరరావు మధుబాబు రామిరెడ్డి కౌన్సిలర్ సత్యానందం కౌన్సిలర్లు మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదోనికి న్యాయం చేయాలి - ఎం ఆర్ పి ఎస్



**టంగుటూరు జనవరి 3 లక్ష్యం న్యూస్**
ఏళ్లకు తరబడి మాదిగలు సాగు చేసుకుంటున్న భూమికి రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడం వివక్షపు అద్దం పడుతుందని ఎం ఆర్ పి ఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరు మండల పరిధిలోని కందులూరు గ్రామంలో ఏళ్ల తరబడి కుంట భూమిని మాదిగలు సాగు చేసుకుంటుండగా రెవెన్యూ అధికారులు నోటీసు బోర్డులు పెట్టడం అన్యాయమన్నారు. శనివారం కోటి మాదిగఅధికారులు నోటీసులు పెట్టిన భూములను పరిశీలించి బాధితులకు అండగా నిల నిలబడటమే కాకుండా వారికి న్యాయం జరిగే వరకూ న్యాయ పోరాటం చేస్తానని ప్రకటించారు.అధికారులు తీరు చూస్తుంటే పేదలకు ఒక న్యాయం... ఉన్నవారికి మరో న్యాయంలా ఉందని అన్నారు.అధికారులు వివక్ష చూపకుండా పేదలకు న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు రావినూతల వెంకటేష్ మాదిగ, ఉదయకుమార్ మాదిగ, సూరపోగు మోజేష్ మాదిగ బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.



# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో బొంగులూరి కిషోర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జనవరి 03 ( లక్ష్యం ప్రతినిధి )**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు. శ్రీమతి సావిత్రీబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు జీడిమెట్ల డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున డిపో ముందు పూలే సావిత్రి భాయ్ విగ్రహాల వద్ద అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మహనీయురాలు సావిత్రి భాయ్ పూలే ని స్మరించుకున్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకు పోదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి జిడిమెట్ల డిపో అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ , రీజనల్ సెక్రెటరీ మాచిని క్రిష్ణ, డిపో అధ్యక్షులు కోలా రాజు, సెక్రెటరీ ముద్దం మహేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, మహిళా నాయకులు గీతా, కవిత, ఉమాదేవి, రాజేశ్వరి ఇంకా ఇతర నాయకులు పాల్గొన్నారు..

# కూతురే కొడుకై తండ్రికి తలకొరివి.

## కన్నతండ్రికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకుంటుంది కూతురు- (ఇన్చార్జ్ వేమారెడ్డి)




**మంగళగిరి జనవరి 03 ( లక్ష్యం న్యూస్)**
తాడేపల్లి పట్టణంలోని కొత్తూరు సెంటర్లో నివసిస్తున్న బుర్రముక్కు పోతురాజు రెడ్డి (53) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. ఆయన అంతిమ క్రియలో పాల్గొన్న మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (DVR) బుర్రముక్కు పోతురాజు రెడ్డి ఒక్క కూతురు మాత్రమే ఉండడంతో కొడుకు లేకపోవడంతో తండ్రికి తలకొరివి పెట్టేవారు లేరని చెప్పడంతో కూతురు తలకోరి పెట్టడంలో తప్పేమిటి కన్నతండ్రికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకుంటుంది. అని వారి బంధువులతో మాట్లాడి కూతురుతో తండ్రి పార్ధవదేహానికి తలకొరివి పెట్టించి తండ్రి చివరి కోరికను నెరవేర్చిన మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి. కూతురు దుఃఖాన్ని దిగమింగుకుని తండ్రికి అంత్యక్రియలు నిర్వహించి తలకొరివి పెట్టింది.

# మొక్కులు తీర్చుకున్న తెదేపా నేతలు.

## వెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో అన్నసంతర్పణ.

## పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్.



**లక్ష్యం న్యూస్, ప్రతినిధి రెడ్డిగూడెం: డిసెంబర్ 3:**
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మొక్కుకున్న తెదేపా నేతలు శనివారం మొక్కులు తీర్చుకున్నారు. రెడ్డిగూడెం మండలంలోని కుదప గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు చీపు కృష్ణ, చీపు చెన్నారావులు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొని ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం ప్రారంభించారు. కుదప గ్రామస్తులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఘనంగా స్వాగతించారు. అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.


# మోదుగులను మర్యాదపూర్వకంగా కలిసిన అంబటి మురళీకృష్ణ



**పెదకాకాని,జనవరి 3. లక్ష్యం న్యూస్ :**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గుంటూరు, కృష్ణా జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి ని శనివారం తన ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలను పొన్నారు నియోజక వర్గ వైసీపీ సమన్వయ కర్త అంబటి మురళీకృష్ణ తెలియజేసినారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న, క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న మోదుగుల వేణుగోపాల్ రెడ్డి కి ఈ నూతన సంవత్సరం దిగ్విజయంగా ఉండాలని,జగన్ మోహన రెడ్డి నాయకత్వాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లడంలో విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

# గుర్తుతెలియని మృతదేహం

**బాపట్ల బ్యూరో జనవరి 3 లక్ష్యం న్యూస్**
బాపట్ల సముద్ర తీర ప్రాంతం సూర్యలంకకు శనివారం గుర్తు తెలియని మృదేహం కొట్టుకు వచ్చింది. సూర్యలంక పొగరికి పేరలి వైపు ఈ మృతదేహం కొట్టుకు రావటం గమనార్హం. సమీప గ్రామస్తులు మృతదేహాన్ని చూసి సమాచారం అందించారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.



# పూర్వ విద్యార్థుల సాధారణ సభ సమావేశం

**పెదకాకాని, జనవరి 3. లక్ష్యం న్యూస్:**
మండల పరిధిలోని నంబూరు గ్రామంలో శ్రీ పోలమ వేమన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంగం సాదరణ సభ( జనరల్ బాడీ మీటింగ్) జనవరి 18వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని. ఈ సమావేశం నంబూరు గ్రామంలోని కన్యక పరమేశ్వరి దేవస్థానానికి ఎదురుగా ఉన్న హాస్టల్ నందు జరుగుతుందని తెలిపారు. కనుక ఈ సమావేశానికి పూర్వ విద్యార్థుల సంఘ శాశ్వత సభ్యులు, సాధారణ సభ్యులు హాజరు కావాల్సిందిగా పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి నంబూరు నాగేశ్వరావు తెలిపారు.

# కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌కు జవ్వాది అభినందనలు



**మంగళగిరి జనవరి 03 ( లక్ష్యం న్యూస్)**
తాడేపల్లిలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ లో రాష్ట్ర కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నాదెండ్ల బ్రహ్మం ప్రమాణ స్వీకార మహోత్సవానికి మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ హాజరై అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల బ్రహ్మంను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట)జనవరి-03**

భారతదేశం మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలుశనివారం నాయుడుపేట పట్టణలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్,ఉపాధ్యక్షులు ఎస్ రామయ్య,టౌన్ అధ్యక్షులు ఆవులు వినోద్,నూర్ బాస్ సంఘం మండల అధ్యక్షులు సులేమాన్, బీసీ కమిటీ సభ్యులు షేక్ షరీఫ్,రాము,లాయర్ సురేష్,బాలాజీ తదితరులు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు లో ఫ్యామిలీ డే



**తెనాలి జనవరి 3 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**

స్థానిక తెనాలి కొత్తపేటలోని ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో శనివారం బ్యాంకు సిబ్బంది ఫ్యామిలీ డే జరుపుకున్నారు. తొలుత బ్యాంకు మేనేజర్ అరవ గోపికృష్ణ బ్యాంకు అందిస్తున్న సేవలు వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు గోలి అమర్, గుమ్మడి అనిల్ కుమార్ ,టి. వెంకటేశ్వరరావు, వి. కిషోర్, జి .కిరణ్ కుమార్, ఎస్. నాగ పవన్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం

## జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ(గార్డ్స్)

### నేను - సావిత్రిబాయి పుస్తకం ను ఆవిష్కరించిన జన విజ్ఞాన వేదిక.



**చిలకలూరిపేట జనవరి - 03 (లక్ష్యం న్యూస్):-**

స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ(గార్డ్స్) ఆధ్వర్యంలో శనివారం ఉదయం సంస్థ కార్యాలయంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బాలిక విద్యా కోసం సావిత్రి బాయి చేసిన కృషి గురించి వివరించారు. అలాగే సమాజంలో ఆమె ఎదుర్కొన్న ప్రతిబంధకాలు తెలియజేసారు. తొలుత ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన నేనూ.సావిత్రిబాయి పుస్తకాన్ని ఆవిష్కరించారు. జెవివి ప్రచురణల విభాగం రాష్ట్ర కన్వీనర్ డా. దార్ల బుజ్జిబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముక్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వినయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు సాహితీ విమర్శకులు, డా. పి.వి.సుబ్బారావు, రిటైర్డ్ ఎక్సైజ్ సి ఐ గోరంట్ల నారాయణ , మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు, న్యాయవాది ఇనగంటి నాగరాజు, డా.విన్సెంట్ పాల్, బత్తుల విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం...

## - కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం...దగా అని అర్థం-

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర

**జయశంకర్ భూపాలపల్లి.జనవరి 03 (లక్ష్యం న్యూస్ )**

సమిష్టిగా సమన్వయంతో ముందుచూపుతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించుకోవచ్చని మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాముత్తారం మండల కేంద్రంలో శనివారం ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాముత్తారం మండలంలో బీఆర్ఎస్ నాయకత్వం పటిష్టంగా ఉందని, గొప్పగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఇటీవల జరిగిన స్తానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు, అధికారం ఏ మాత్రం పని చేయలేదని అర్థం అవుతుందన్నారు. డబ్బు అధికారం అక్కడక్కడ మాత్రమే పని చేసిందని, అనేక గ్రామాల్లో ప్రజలే విజయంసాధించారన్నారు. మనలో కొంత సమన్వయ లోపం ఉందని అంటున్నారని, కానీ కాంగ్రెస్సోళ్లు తెలివిగా పోతున్నారని, మనం అమాయకత్వంతో నమ్ముతున్నామని, జాగ్రత్త పడకపోవడమే మనకు శాపం అవుతుందన్నారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు టీం వర్క్ చేసి మన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అయితే ప్రస్తుతం గెలిచిన సర్పంచ్‌లకు ప్రలోభాలకు గురి చేసి పార్టీలోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తారని, వారి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో సర్పంచ్‌లకు ఏ పని కాదని, ప్రభుత్వం వద్ద నిధులు లేవని, కేంద్రంనుంచే నేరుగా వస్తాయన్నారు. ఇప్పటికే రెండేళ్లు గడిచిపోయిందని, మరో ఏడాది అటూ ఇటూ వెళ్లినా మరో రెండేళ్లు కష్టపడితే అటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా మోసమని, ఏదోపనిచేస్తామంటూ మభ్యపెట్టడం వారి నైజమన్నారు. గతంలో దుద్దిళ్ల శ్రీధర్ మంత్రిగా ఉన్న సమయంలో మంథని మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామ పరిధిలోని బైరన్‌గడ్డకు రోడ్డు వేయిస్తానని అక్కడి రాజయ్యతో ఫోన్ మాట్లాడాడని,కానీ ఇప్పటి వరకు రోడ్డు వేయించలేదన్నారు. ఓట్లు వస్తేనే ఏదో చెప్పి బయటపడాలని చూస్తారని, కానీ మహాముత్తారం మండల ప్రజలు మాత్రం చైతన్యంతో ఉన్నారని ఆయన అభినందించారు.

# కళింగలో జాతీయ చేనేత ప్రదర్శన

హైదరాబాద్ (లక్ష్యం న్యూస్ )

సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే చేనేతనే వస్త్ర ప్రదర్శన బంజారాహిల్స్ లో ప్రారంభమైంది. నగరంలోని కళింగ కల్చరల్ హాల్లో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన పేరుతో ఏర్పాటైన ఈ ఎగ్జిబిషన్ని సోషలైట్ అలేఖ్యరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాల్లో కొలువుదీరిన చేనేతకారుల వస్త్ర ఉత్పత్తులను ఆమె తిలకించారు. నేతకారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత గురించి అడిగి తెలుసుకుంటూ సందడి చేశారు. చేనేత ఉత్పత్తులకు నేటికీ వన్నె తగ్గలేదని, నేటితరం యువత కూడా హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని అలేఖ్యరెడ్డి అన్నారు. భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 11 వరకూ కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, నేత బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 74 వేల రకాల వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకాలు

**రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కార్యక్రమం**

**మంగళగిరి జనవరి 03 ( లక్ష్యం న్యూస్)**

బాలికలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షించాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో ఉచిత హెచ్‌పీవీ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ తెలిపారు. శనివారం వి.జె. జూనియర్ కాలేజి ఆవరణలో మీడియా తో ఆయన మాట్లాడుతూ 9 నుంచి 14 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మంగళగిరి నియోజకవర్గంలోని సుమారు వెయ్యి మందికి పైగా బాలికలకు ఈ టీకాలను ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి తల్లిదండ్రులు 7207403150 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తమ పిల్లల పేర్లను నమోదుచేసుకోవచ్చన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ



సర్వే ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు నిమిషాలకు ఒక మహిళ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ ప్రమాదకర వ్యాధి నుంచి మహిళలు సురక్షితంగా ఉండాలంటే ముందస్తు చర్యగా క్వాడ్రివాలెంట్ హెచ్‌పీవీ టీకాను రెండు మోతాదుల్లో తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సుమారు రూ.50 లక్షల వ్యయంతో, తల్లిదండ్రుల అనుమతితో 1000 మందికి పైగా బాలికలకు ఈ టీకాలను పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ అంకాలజిస్టులు, వైద్యులు, నర్సుల పర్యవేక్షణలో సురక్షితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి మంగళగిరి నియోజకవర్గంలోని అర్హత కలిగిన ప్రతి బాలికకు హెచ్‌పీవీ టీకాలు అందించాలనే లక్ష్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి పనిచేస్తుందని ఆయన అన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తీవ్రతను తల్లిదండ్రులు గుర్తించి ఈ కార్యక్రమానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, ప్రాజెక్ట్ శక్తి చైర్మన్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, ప్రాజెక్ట్ కార్యదర్శి గాజుల శ్రీనివాస్, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చనుమోలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 రెండవ రౌండ్ డ్రా

## రేపటితో ముగియనున్న మొదటి రౌండ్ మ్యాచ్ లు





**మంగళగిరి, జనవరి 03 ( లక్ష్యం న్యూస్)**

నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ -4 మ్యాచ్ లు గత 14 రోజులుగా కొనసాగుతున్నాయి. 128 జట్టుల మధ్య మొదటి రౌండ్ 64 మ్యాచ్ లు రేపటితో ముగియనున్నాయి. సోమవారం నుండి ఎంపిఎల్ సీజన్ - 4 రెండవ రౌండ్ మ్యాచ్ లు జరగనున్నాయి. రెండవ రౌండ్, మొదటి రౌండ్ లో గెలుపొందిన 64 జట్టుల మధ్య 32 మ్యాచ్ లు నిర్వహించనున్నారు. శనివారం సాయంత్రం నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో టీడీపీ నాయకులు రెండవ రౌండ్ డ్రా కార్యక్రమం క్రీడాకారుల సమక్షంలో నిర్వహించారు. రెండవ రౌండ్ లో తలపడనున్న మ్యాచ్ ల వివరాలను ఆయా జట్ల సభ్యులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చందు, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు శంకరశెట్టి పిచ్చియ్య, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ యర్రగుంట్ల భాగ్యరావు, అబ్దుల్ మజీద్, కొదమల సురేష్, వాకా మాధవ రావు, వంగర హనుమాన్, ఈపూరి పెద్దబ్బాయ్, తోట సాంబయ్య,షేక్ నాగుల్ మీరా, చెల్లూరి సత్యనారాయణ,తిరువీధుల సతీష్, గోసాల రాఘవ, మర్రి ఏసుబాబు,షేక్ ఇమాంసా,దానబోయిన శివశంకర్, నక్క రాజశేఖర్,కౌతరపు శ్రీనివాసరావు, కట్టెపోగు కిషోర్, పిన్నిబోయిన నరేంద్ర, కొండ జనార్దన్, బుడ్డా రవి,బట్టు సాయి బాబు, అదిగోప్పుల శ్రీను,మేకా గోపి, తదితరులు పాల్గొన్నారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్‌స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుంది ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందజేస్తున్నారు.

# పరీక్షల నిర్వహణలో అధికారుల సమన్వయం అవశ్యం

**బాపట్ల బ్యూరో జనవరి 3 లక్ష్యం న్యూస్**

ఏపీపీఎస్ ద్వారా నిర్వహించే శాఖపరమైన పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ తెలిపారు.శనివారం, స్థానిక కలెక్టరేట్లోని ఆర్ డి ఓ చాంబర్లో పరీక్షల కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా శాఖా పరమైన పరీక్షలను ఈనెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు మొత్తం 12 విభాగాలుగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షను వేటపాలెం మండలం, నాయన పల్లి గ్రామంలోని అయాన్ డిజిటల్ జోన్ సెంట్ఆన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలు ఆబ్జెక్టివ్, కన్వెన్షనల్ రెండు రకాలుగా నిర్వహిస్తారని, ఆబ్జెక్టివ్ రకం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు,కన్వెన్షనల్ రకం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు జరుగుతాయని, ఆబ్జెక్టివ్ పరీక్షలకు 1474 మంది, కన్వెన్షనల్ పరీక్షకు 735 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఆరు రోజులు పాటు



జరిగే శాఖపరమైన పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర గౌడ్ తెలిపారు. పరీక్ష జరిగే కేంద్రంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మంచినీళ్లను అందుబాటులో ఉంచాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు తెలిపారు.పరీక్షలకు విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తుగా జనరేటర్లను ఏర్పాటు చేయాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఆరు రోజుల పాటు పరీక్ష కేంద్రంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని, మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,పరీక్ష జరిగే కేంద్ర ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేయాలని ఆయన పోలీస్ అధికారులకు సూచించారు.పరీక్ష నిర్వహించే కేంద్రంకు ఉదయం 8:30 నుండి 9:30 వరకు లోపలికి అనుమతిస్తారని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. పరీక్ష కేంద్రం నకు సెల్ ఫోన్ అనుమతించబడదని, పుస్తకాల ఆధారంగా వ్రాసే పరీక్షకు పాఠ్యపుస్తకాలను, సర్వీస్ పుస్తకాలను మాత్రమే అనుమతిస్తారని, ఎటువంటి నకళ్లను, గైడ్స్, డైరీలను అనుమతించరని ఆయన అన్నారు. పరీక్ష జరిగే తేదీలలో ఎటువంటి అవాంతరమైన సంఘటన జరగకుండా, పరీక్షల నిర్వహణ చాలా సున్నితమైన అంశంగా భావించి అధికారులందరూ సమన్వయంతో పరీక్షలు నిర్వహణను విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మల్లికార్జున్ రావు, పరీక్షల చీఫ్ సూపర్డెంట్ భాను ప్రకాష్, వేటపాలెం, బాపట్ల తహసిల్దార్ గీతా రాణి, సలీమా, ఏపీపీఎస్సీ పరీక్ష నిర్వహణ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర ప్రదేశ్ ను పెట్టుబడుల ప్రదేశ్ గా మార్చిన

## ఘనులు చంద్రబాబు,లోకేశ్ - ప్రత్తిపాటి

- నాడు రాష్ట్రం నుంచి పరిశ్రమలు, పెట్టుబడిదారులు పలాయనబాట పడితే నేడు పరుగున వచ్చేందుకు పోటీ పడుతుండటం, ప్రగతిసాధకుడైన చంద్రబాబునాయుడి పాలనా దక్షతకు నిదర్శనం.
- ప్రపంచం మెచ్చే చంద్రబాబు పాలనా సంస్కరణల్ని స్వాగతిస్తేనే రాష్ట్రంలో జగన్ కు వైసీపికి మనుగడ ప్రత్తిపాటి



**చిలకలూరిపేట డిసెంబర్ - 03 (లక్ష్యం న్యూస్):-**

నవ్యాంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల ప్రదేశ్ గా,సన్ రైజ్ స్టేట్ ను ఇన్వెస్ట్మెంట్స్,ఎంప్లాయ్ మెంట్ కు కేరాఫ్ గా మార్చిన ఘనత చంద్రబాబు,లోకేశ్ లదే. వారు ఇరువురి నిర్విరామ కృషి వల్లే ఏఐ టెక్నాలజీ, క్వాంటమ్ ఆవిష్కరణలతో పాటు, ఐటీ ఇతర రంగాల దేశియ పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ దేశంలో మేటిగా నిలిచింది. 9 నెలల్లో (2025 ఏప్రియల్ -డిసెంబర్) 25.3శాతం పెట్టుబడుల వాటా జాతీయ పారిశ్రామిక అధ్యాయానికే గొప్ప మైలురాయని చెప్పొచ్చు. కేవలం 18 నెలల్లో రాష్ట్రానికి 25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగావకాశాలు రావడం విజనరీ నాయకుడి వినూత్న పాలనా సంస్కరణల ప్రతిఫలమే అనడం అతిశయోక్తి కాదు. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, 25 ప్రధాన పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్, ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్సులు ప్రపంచ పారిశ్రామిక వేత్తల దృష్టిని ఏపీవైపు మళ్లేలా చేశాయి. నాడు రాష్ట్రం నుంచి పరిశ్రమలు, పెట్టుబడిదారులు పలాయనబాట పడితే నేడు పరుగున వచ్చేందుకు పోటీ పడుతుండటం, ప్రగతిసాధకుడైన చంద్రబాబునాయుడి పాలనా దక్షతకు నిదర్శనం. నాడు బెదిరింపులు, కక్షసాధింపులు నేడు మనసుదోచే పాలసీలు.. సత్వర అనుమతులు పన్నురాయితీలువైసీపీ పాలనలో పారిశ్రామికవేత్తలకు బెదిరింపులు కక్షసాధింపులు కమీషన్ల వేధింపులు ఎదురైతే, కూటమి ప్రభుత్వంలో పన్నురాయితీలు, మనసుదోచే పాలసీలు, ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్సులు వారిని ఏపీకి వెళ్లే దిశగా ప్రోత్సహిస్తున్నాయి.వచ్చిన ప్రతి పెట్టుబడికి కార్యరూపమిచ్చే దిశగా మంత్రి లోకేశ్ ప్రణాళికాబద్ధంగా పట్టుదలతో పనిచేస్తున్నారు. పెట్టుబడుల ఒప్పందం ఖరారైంది మొదలు తక్కువ ధరకే భూ కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టి, పారిశ్రామిక వేత్తల మనసు చూరగొంటున్నారు. ప్రభుత్వ పనితీరుతో అనతికాలంలోనే విశాఖ నగరం,డేటా ఏఐ హబ్ గా,అమరావతి క్వాంటమ్ సిటీగా మారడం తథ్యం దాంతో సన్ రైజ్ స్టేట్ రూపురేఖలతో పాటు, ఇంటికో పారిశ్రామికవేత్త అన్న పాలకుల లక్ష్యం నెరవేరే సమయం దగ్గరలోనే ఉంది. రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడటమే తమ జన్మహక్కుగా భావిస్తూ ప్రతి అభివృద్ధికి కొర్రీలు, కుట్రలు,కోర్టుల్లో కేసులేయిస్తున్న జగన్.. వైసీపీ నేతలు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలి, ఊరందరిదీ ఒకదారి అయితే ఉలిపికట్టెది మరోదారి అన్నతీరుగా కాకుండా ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తున్న చంద్రబాబు పాలనా సంస్కరణల్ని జగన్ అండ్ కో మనస్ఫూర్తిగా స్వాగతించాలి. అప్పుడే జగన్ కు, వైసీపీకి రాష్ట్రంలో,రాజకీయాల్లో మనుగడ అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 4-1-2026

# ఫ్యూచర్ సిటీ తర్వాత... ముందు మాకు రోడ్డు వేయండి

**ఏండ్లు గడుస్తున్న రోడ్డు పనులు పూర్తి చేయలేదంటూ కుటుంబాలతో కలిసి ర్యాలీ చేపట్టిన అపర్ణ వాసులు కోట్లలో పన్నులు కడుతున్నాం... కనీస వసతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు**

రంగారెడ్డి (లక్ష్యం న్యూస్ )

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పోలి?స్ స్టేషన్ పరిధిలో అపర్ణ హిల్ పార్క్, అపర్ణ సిలికాన్, అపర్ణ గార్డెనియాల నివాసితులు శనివారం రోడ్డెక్కారు. తమ ఇండ్లకు వెళ్ళేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలతో కలిసి ర్యాలీగా రోడ్డుపైకి వస్తేన్నన మా బాధలు అర్థం చేసుకుంటారని వేలాది మందితో అపర్ణ హిల్ పార్క్ నుంచి చందానగర్ 00

**జీహెచ్ఎంసి కార్యాలయం వరకు ర్యాలీని**

నిర్వహించామన్నారు. మియాపూర్ సర్కిల్ ముట్టడించారు.

2023లో ఎమ్మెల్యే గాంధీ మా సమస్యను అసెంబ్లీలో చర్చించడంతో సమస్య తీరుతుంది అనుకున్నాం. కానీ ఆయన మరోసారి ఎమ్మెల్యేగా గెలిచాడే తప్ప మా రోడ్డు పురోగతి సాధించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసిన, నేటి వరకు పనులు పూర్తి చేయలేదని, ఇప్పుడు మరోసారి శంకుస్థాపన చేసి రోడ్డు పై ఏర్పడిన గుంతలను మూస్తూ ప్యాచ్ వర్క్ చేస్తున్నారంటూ మండి పడ్డారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలే ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం మంచిగా ఉన్నారంటున్నారు. కోట్లలో పన్నులు చెల్లిస్తున్నాం.. సరైన వస్తతులు కల్పించే బాధ్యత ప్రభుత్వం పై లేదా అంటూ ప్రశ్నించారు. గతుకుల రోడ్డుపై ప్రయాణించాలంటే భయంగా ఉందని, గర్భిణీలు ఈ రోడ్డు పై ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు పనులు పూర్తి చేసి మా ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# ఇదే కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు ఉన్న తేడా.. ఉత్తమ్‌పై హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్ జనవరి 3 (లక్ష్యం న్యూస్ )

;మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. "అసెంబ్లీలో ఆడియో?విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోము." అని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు.అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ కు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన :-ఇమ్మడి సురేంద్రబాబు

# ఏ పీ జె యు పల్నాడు జిల్లా అధ్యక్షులు




చిలకలూరిపేట, జనవరి - 03 (లక్ష్యం న్యూస్ ): - నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకులు, మండలనేని చరణ్ తేజ కు నూతన సంవత్సరంను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు, బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్, అడ్వకేట్ ఇమ్మడి సురేంద్రబాబు, ఏపీజేయు సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తోట మల్లి, పల్నాడు జిల్లా ఏపీజేయు సెక్రెటరీ సాతులూరి కోటేశ్వరరావు (బెంజి), ఏపీజేయు లీగల్ సెల్ అడ్వైజర్, చిలకలూరిపేట మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సాప ఆదినారాయణ, టిపి మాస్టారు ఏపీజేయు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్కూల్ గేమ్స్ నెట్ బాల్ పోటీలకు ఏఎంజీ విద్యార్థి ఎంపిక..




**చిలకలూరిపేట,జనవరి - 03 (లక్ష్యం న్యూస్):-** పట్టణంలోని స్థానిక ఏఎంజీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చొప్పరపు శ్రీ మణికంఠ ఈ నెల జనవరి 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు రాజస్థాన్ లోని బల్మార్లో జరగబోయే జాతీయ స్కూల్ గేమ్స్ అండర్ 17 నెట్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొనబోవుచున్నాడు. ఈ క్రీడాకారుడు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని పడమట జిల్లా పరిషత్ హై స్కూల్ లో డిసెంబర్ 8వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 నెట్ బాల్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరుపున పాల్గొని విశేష క్రీడా ప్రతిభను కనపరిచి జాతీయ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనాడు. ఈ క్రీడాకారుడిని ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి, ఏఎంజీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృపాదానం,పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్ మరియు పద్మావతి, గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి గోపి మరియు శిరీష, బాపట్ల జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బుజ్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు కరిముల్లా చౌదరి, పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఖాదర్ మస్తాన్ మరియు స్వర్ణ రాజు, గుంటూరు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొండయ్య మరియు యార్లగడ్డ శ్రీనివాసరావు, చిలకలూరిపేట జోన్ అధ్యక్ష కార్యదర్శులు వాని. ఖాసీం బుడే మరియు మధు, ఏఎంజీ వ్యాయామ ఉపాధ్యాయులు రాజు మరియు రాజేష్ , స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు శ్రీ మణికంఠ ను అభినందించారు.

# వాటర్ ప్లాంట్ల పై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన

## - పురపాలక సంఘం కమిషనర్ పి.శ్రీహరిబాబు

చిలకలూరిపేట, జనవరి - 03 (లక్ష్యం న్యూస్ ):-

పట్టణంలోని పురపాలక సంఘం కమిషనర్ పి.శ్రీహరిబాబు శనివారం వాటర్ ప్లాంట్లపై అకస్మిక తనిఖీలు చేశారు. పట్టణ ప్రజలకు శుద్ధ తాగునీరు అందేలా నాణ్యత, హైజీన్ పరంగా పరిశీలించారు.లోపాలు గమనించగా సంబంధిత చర్యలు ప్రకటించారు. తనిఖీలో భాగంగా వాటర్ ప్లాంట్లలో నీటి ఫిల్టరింగ్, డ్రమ్‌లు, ప్యాకింగ్ పద్ధతులను సమీక్షించారు.అధికారులు, స్థానికుల సామీప్యంతో జరిగిన ఈ తనిఖీలు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించబడ్డాయి. లైసెన్స్‌లు, నాణ్యత ప్రమాణాలు పాటించమని ఆదేశాలు జారీ చేశారు.ఈ చర్యలతో పట్టణవాసులకు నాణ్యమైన తాగునీరు అందే అవకాశం పెరిగింది. అనధికారయూనిట్లపై కఠినతను ప్రతిస్తామని తెలిపారు.రెగ్యులర్ తనిఖీలు జరుపుతామని కమిషనర్ తెలిపారు.



# సుగవాసిని కలసిన టిడిపి నేతలు

రాయచోటి, జనవరి03: (లక్ష్యం న్యూస్ )

రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సుగువాస ప్రసాద్ బాబును శనివారం పలువురు పార్లమెంటు పరిధిలోని టిడిపి నేతలు కలసి శుభాకాంక్షలు తెలిపారు రాజంపేట పార్లమెంట్ నూతన టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు కలిసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాజంపేట నియోజకవర్గ సీనియర్ టిడిపి నేతలు..సరైన సమయంలో సమర్థుడైన యువనేతకు పగ్గాలు ఇవ్వడం మంచి నిర్ణయం అని,అలాగే ప్రసాద్ బాబు అధ్యక్షులుగా రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి,అలాగే ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండా మోస్తున్న నికార్సైన కార్యకర్తల శ్రేయస్సు కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ నేతలు విజ్ఞప్తి చేసారు, రాజంపేట పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య మరియు భగవాన్ రెడ్డి,ఒంటిమిట్ట మండల సీనియర్ టిడిపి నాయకుడు కిరణ్ కుమార్, నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కడితం రామమోహన్ నాయుడు,సిద్దవటం మాజీ సింగల్ విండో అధ్యక్షులు సుధా మురళి ,మాధవరం కూటమి నాయకులు అవ్వారు రవిశంకర్,సుండుపల్లె మైనారిటీ నేత చాంద్ బాషా,టిడిపి నేత వేంకటాద్రి నాయుడు,వార్డ్ సభ్యులు సామల చెంగయ్య,సిద్దవటం టీడీపీ నాయకుడు పుత్తా శివానంద,తదితర కార్యకర్తలు కలిసి శాలువ కప్పి పూల బోకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారురాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో బడిశెట్టి రవి గారి ముద్దుల తమ్ముడు బడిశెట్టి భరద్వాజ్ రాయల్(చిన్న) జన్మదిన వేడుకలను తన అభిమాన నాయకుడు,రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు సంక్షంలో కేక్ కట్ చేసి బడిశెట్టి భరద్వాజ్ రాయల్ (చిన్న) ప్రసాద్ బాబు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారురాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ హుస్సేని సాహెబ్. రాయచోటి సర్కాజీ షర్ఫుద్దీన్ డాక్టర్ హుస్సేని సాహెబ్ మైనారిటీ సోదరులతో విచ్చేసి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు శనివారం రోజు రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా కేంద్రం విషయం మరియు జిల్లా సమస్యల పైన చర్చించారు.రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు కలిసిన సుండుపల్లి మండలం రాచపల్లెకు చెందిన పటాన్ దర్బార్ భాయ్ వారి మిత్ర బృంద.ఇటీవల కువైట్లో శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు అభినందన సభలో మదనపల్లి ఎమ్మెల్యే గౌరవ నీయులు శ్రీ షాజహాన్ బాషా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరిన యువ నాయకులు పఠాన్ ఖాన్ భాయ్ గారి తమ్ముడు పఠాన్ దర్బార్ భాయ్ మిత్ర బృందం రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు శనివారం రోజు రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో కలిసి పూల మాల వేసి బోకే అందజేసి శాలువ కప్పి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై

# సమీక్షా సమావేశం నిర్వహించిన

## కార్యనిర్వహణాధికారి

శ్రీశైలం (లక్ష్యం న్యూస్ )

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 08వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నాయి. మహాశివరాత్రి పర్వదినం ఫిబ్రవరి 15తేదీన రానున్నది. 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు ఈరోజు (03.01.2026) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మరియు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో, ధర్మకర్తల మండలి సహకారంతో మహాశివరాత్రి ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను కూలంకుషంగా చర్చించారు. ఆయా విభాగాధిపతులకు, పర్యవేక్షకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అన్ని విభాగాలు కూడా ఇప్పటికే రూపొందింపజేసుకున్న ప్రణాళికను అనుసరించి ఏర్పాట్లన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8న ప్రారంభమవుతున్నప్పటికీ భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందుకే శివరాత్రి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పనులు పూర్తి నాణ్యతతో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం భక్తులరద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకే అన్నీ ఏర్పాట్లు కూడా గత సంవత్సరం కంటే కూడా అధికస్థాయిలో చేయాలన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోట కూడా అవకాశం మేరకు 20 నుండి30 శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు. పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైనచోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అటవీశాఖ వారి సహకారంతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేద తీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో విశాలమైన ప్రాంగణం ఉండేటట్లుగా పైప్‌పెండాల్స్, షామియానాలు మొదలైనవాటిని వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలన్నారు. వీటివద్ద తగినంత విద్యుద్దీపాల ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. క్యూలైన్లన్నీ దృఢంగా ఉండేవిధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రజాసౌకర్యాలకు ( మూత్రశాలలు మరియు మరుగుదొడ్లు) అవసరమైన అన్ని మరమ్మతులు చేయించి వినియోగంలోకి వచ్చేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మంచినీటిసరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. రోజువారి నీటిసరఫరా సామర్థ్యాన్ని, బ్రహ్మోత్సవాలలో క్షేత్రానికి వచ్చే భక్తులరద్దీని బేరీజు వేసుకుంటూ తగు ముందస్తు జాగ్రత్తలో నీటిసరఫరా ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అవసరమైనచోట్ల అదనపు కుళాయిలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల తగు ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నారు. గతంలో వలనే క్షేత్రపరిధిని జోన్లుగా, సెక్టార్లుగా విభజించి, ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగు ఏర్పాట్లు, సామాన్లు భద్రపరుచుగది, ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, భద్రతా విభాగం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా సారి అదనపు ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచికబోర్డులు అధికసంఖ్యలో ఉండాలన్నారు. అదేవిధంగా పాతాళగంగలో కూడా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ముఖ్యంగా పాతాళగంగలో సేఫ్టీమెష్ (రక్షణ కంచె), పాతాళగంగలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదుల ఏర్పాట్లు, పాతాళగంగమెట్లమార్గంలో అవసరమైన మరమ్మతులు మొదలైనవాటిపట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అన్నప్రసాదవితరణ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అన్నదానం చేసే స్వచ్ఛందసేవాసంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. గత సంవత్సరం లడ్డు ప్రసాదాల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి తగినన్నీ లడ్డు ప్రసాదాలను సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వున్న కౌంటర్లకు అదనంగా మరో 20 లడ్డుకౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 30 లడ్డు ప్రసాదాలకౌంటర్లు అందుబాటులో ఉంచాలన్నారు

# అసెంబ్లీని రేవంత్ ప్యాలెస్‌లా నడిపిస్తున్నారు..

# స్పీకర్‌పై గంగుల కమలాకర్ ఫైర్

## మాజీ మంత్రి గంగుల కమలాకర్

హైదరాబాద్ జనవరి 3 (లక్ష్యం న్యూస్ )

;ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇన్ని అవమానాలు ఎదుర్కోలేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కిరణ్‌కుమార్ రెడ్డి అప్పట్లో స్పీకర్‌గా ఉండే అని.. ఆ తర్వాత మనోహర్ అయ్యారని.. అయినా ఉద్యమ సమయంలో ఇలాంటి అవమానాలు జరగలేదని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న సభ్యులు అందరికీ సమాన హక్కులు ఉంటాయని అప్పటి స్పీకర్ మనోహర్ తమకు సమయం ఇచ్చేదని గుర్తుచేశారు. కానీ నిన్న అసెంబ్లీలో స్పీకర్ తీరు బాధాకరమని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా నిర్బంధం చేయలేదని.. మా గొంతు నొక్కలేదని గంగుల కమలాకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాలిపోయిన మోటార్లు, ఎండిపోయిన పంటలను అసెంబ్లీకి తీసుకొనిపోయామని గుర్తుచేశారు. పక్షపాత వైఖరితో ఉండకండి అని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు హితవు పలికారు. మీ వ్యవహార శైలిని మార్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రికి ఎలాంటి హక్కు ఉంటుందో అందే అందరు సభ్యులకు ఉంటుందని తెలిపారు. మా హక్కుల కోసమే మాట్లాడామని చెప్పారు.నిన్న అసెంబ్లీలో గిల్లికజ్జాలు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూశాడని గంగుల కమలాకర్ అన్నారు. మమ్మల్ని తిట్టేందుకే సభకు వచ్చాడని, కడుపునిండా తిట్టి వెళ్లాడని విమర్శించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి రెండు గంటలు మాట్లాడతాడా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ఎజెండా కూడా పొద్దున రెండుగంటలకు ఇస్తారా అని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంపై మాట్లాడటానికి నేను, జగదీశ్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వమని చెప్పడమేంటని స్పీకర్‌పై గంగుల కమలాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి మేం భజన చేయాలా అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ హుందాగా నడిచిందని తెలిపారు. గత స్పీకర్ ప్రతిపక్షాలకు తగినంత సమయం ఇచ్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుత స్పీకర్ బీఆర్ఎస్ సభ్యుల గొంత నొక్కేందుకు పనిచేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లా, రేవంత్ ప్యాలెస్‌లా నడిపిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి భజన చేసేందుకు అసెంబ్లీకి వెళ్లాలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్, సీఎం సభ సంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు.

# రాయలసీమ జిల్లాలకు మహర్ధశ

తిరుపతి, జనవరి 3, (లక్ష్యం న్యూస్ )

దేశంలో రెండు కీలక జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలో నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం, ఒడిశాలో ఔఊ-326 విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ కారిడార్లు ఏపీతో అనుసంధానం కానున్నాయి. ఈ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్ర నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు..దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో ఒకటి మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం. మరొకటి ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ. ఈ మెగా ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుందిఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కొప్పళ, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది. ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లాల ప్రజలు సోలాపూర్ వెళ్లాలంటే, హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటివని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం ఒకటి కాగా.. ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ మెగా ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుంది.ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను.. సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కొప్పళ, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది. ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా.. పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లా ప్రజలు.. సోలాపూర్ వెళ్లాలంటే.. హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటిదని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# వల్లభనేని వంశీ మళ్లీ ...

విజయవాడ, జనవరి 3 (లక్ష్యం న్యూస్ )

సామాన్యుడికి కేసులు, కోర్టులు అంటే భయం. ఎందుకంటే మంచి భవిష్యత్తు పోతుంది.. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయి. కానీ రాజకీయ పార్టీల నేతలకు అలా కాదు. వారికి కేసులు అనేవి కామన్. జైలు జీవితం అనేది సర్వసాధారణం. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పరారీ అయినట్లు వార్తలు వస్తున్నాయి.. ఓ కేసు విషయంలో ఆయనకు అరెస్టు తప్పదని ప్రచారం నడుస్తోంది. తన కార్యాలయం వద్ద ఆందోళన చేసిన టిడిపి కార్యకర్త పై దాడి చేశారన్న ఫిర్యాదు పై ఆయనను అరెస్టు చేస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే ఇప్పుడు ఆయనతో పాటు అనుచరులు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే అందులో ఎంత నిజం ఉందో చూడాలి.2019లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఫిరాయించారు వల్లభనేని వంశీ మోహన్. ఆ సమయంలో ఆయన కేవలం చంద్రబాబుతో పాటు లోకేష్ పై విరుచుకు పడడానికే అన్నట్టు ఉండేవారు. కేవలం దానికోసమే ఆయనను వైసీపీలోకి రప్పించినట్లు అప్పట్లో వ్యవహారం నడిచేది. నోటికి ఎంత వస్తే అంత మాట అనేవారు వల్లభనేని వంశీ మోహన్. ఒకానొక దశలో చంద్రబాబు సతీమణి కోసం కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు లోకేష్. రెడ్ బుక్ లో అందరి పేర్లు రాస్తున్నానని.. తప్పకుండా అందరిపై చర్యలు ఉంటాయని అప్పట్లో హెచ్చరించారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వల్లభనేని వంశీ మోహన్ విషయంలో పెద్దగా కలుగ చేసుకోలేదు. అయితే వైసీపీ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి జరిగింది. అప్పటి కేసును ఉపసంహరించుకోవాలని కోరుతూ కార్యాలయంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్ పై ఒత్తిడి చేశారు వల్లభనేని వంశీ మోహన్. బాధితుడు ఫిర్యాదుతో ఆ కేసు మళ్లీ మొదలైంది. అలా ఒక్కో కేసు వల్లభనేని వంశీ మోహన్ మెడకు చుట్టుకుంది. దాదాపు 5 నెలలకు పైగా రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు వల్లభనేని వంశీ మోహన్. పలుమార్లు జైలులో అస్వస్థతకు కూడా గురయ్యారు. అయితే బెయిల్ పై బయటకు వచ్చిన ఆయన అనారోగ్యానికి గురి కావడంతో కొద్దిరోజుల పాటు విశ్రాంతి తీసుకున్నారు. ఇటీవల రాజకీయ పరామర్శలు చేస్తున్నారు. పొలిటికల్ గా యాక్టివ్ అవుతున్నారు.అయితే ఇప్పుడు మరోసారి వల్లభనేని వంశీ అరెస్ట్ జరుగుతుందని ప్రచారం నడిచింది. కూటమి అధికారంలోకి వచ్చిన కొత్తలో తెలుగుదేశం పార్టీ ఒక నిరసన కార్యక్రమం చేసింది. వల్లభనేని వంశీ మోహన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన ఓ టిడిపి కార్యకర్తపై అనుచరులతో దాడి చేయించారన్నది ఆయనపై వచ్చిన అభియోగం. ఎప్పుడో నెలల కిందట వచ్చిన ఫిర్యాదు పై ఇప్పుడు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు సిద్ధపడ్డారు. దీంతో వల్లభనేని వంశీ మోహన్ తో పాటు ఆయన అనుచరులు కనిపించకుండా మానేశారు. అప్పటినుంచి వల్లభనేని వంశీ మోహన్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు ప్రచారం జరిగింది. కానీ ఆయన ముందస్తు బెయిల్ కోసం అలా చేసి ఉంటారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకసారి కేసులు ఎదుర్కొని బెయిల్ పై బయటకు వచ్చాక అంత ఈజీగా మళ్లీ జీవితం ఉండదని చెబుతున్నారు. ఎందుకంటే అంతకు ముందు కేసుల్లో బెయిల్ తీర్పులను ఆధారంగా చేసుకుని న్యాయపరంగా ఉపశమనం పొందే అవకాశం ఉంటుంది. కేవలం కోర్టు నుంచి వచ్చే ఆదేశాల కోసం ఎదురు చూస్తారే తప్ప అజ్ఞాతంలోకి వెళ్లారన్నది మెజారిటీ విశ్లేషకుల అభిప్రాయం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

# ఫారిన్ టూరులో టీడీపీ నేతలు

**గుంటూరు జనవరి 3 (లక్ష్యం న్యూస్ )**

ఎంత పెద్దవారికైనా వారికంటూ ఒక కుటుంబం, జీవితం ఉంటుంది. అది కాదనలేని సత్యం కూడా. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు కుటుంబాలతో ఎక్కువ సమయం గడపలేరు. రాజకీయ పార్టీల అధినేతలు, ప్రభుత్వ అధినేతలు క్షణం తీరిక లేకుండా గడుపుతుంటారు. అటువంటివారు కుటుంబాలతో గడిపేది చాలా తక్కువ సమయం. అందుకే ఏడాదికి ఒకసారి.. ఆరు నెలలకు ఒకసారి కుటుంబాలతో ప్రశాంతంగా గడిపేందుకు విదేశాలకు వెళుతుంటారు. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న ఏదో ఒక కార్యక్రమం ఉండనే ఉంటుంది. అయితే తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా విదేశాలకు వెళ్లారు. దానిపై రాజకీయ ప్రత్యర్థులు నెగిటివ్ ప్రచారం చేస్తున్నారు. అది ఒక తప్పుగా చిత్రీకరిస్తున్నారు. అయితే ఈ విషయంలో మీడియా అతిగా ప్రచారం చేస్తోంది. సోషల్ మీడియా అయితే లేనిపోని ప్రచారం చేస్తూ ఉంది.తెలుగు మీడియాలో ప్రాధాన్యతాంశాలు ఎప్పుడూ మారిపోతూ ఉంటాయి. ఒకసారి వారికి తప్పుగా అనిపిస్తుంది.. మరోసారి అదే ఒప్పుగా అనిపిస్తుంది. చంద్రబాబు తన కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్లారు. అంతకుముందే లోకేష్ తన భార్య, కుమారుడితో కలిసి విదేశాలకు వెళ్లారు. ప్రైవేట్ కార్యక్రమాల పేరిట తన కార్యాలయం నుంచి ఒక షెడ్యూల్ ప్రకటన విడుదల చేశారు. సీఎం చంద్రబాబు, ఆయన భార్య భువనేశ్వరి తో కలిసి ఆలస్యంగా బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ఇప్పుడు కూడా విదేశీ పర్యటన అంటూ క్లారిటీ ఇచ్చారు. సీఎంవో నుంచి ప్రకటన కూడా వచ్చింది. అయితే దీనిని రాజకీయం చేయాలని చూస్తోంది ఒక సెక్షన్ ఆఫ్ మీడియా. అందులో ఏం తప్పు ఉందని మరో సెక్షన్ ఆఫ్ మీడియా చెబుతుండడం విశేషం. అయితే గతంలో జగన్ సీఎంగా ఉన్నప్పుడు విదేశీ పర్యటనలకు వెళితే ఇదే మీడియా వ్యతిరేకించేది. అదే మీడియా మద్దతుగా ప్రచారం చేసేది. కానీ ఇప్పుడు రివర్స్ గా మారింది. ఎందుకంటే రాజకీయ ప్రాధాన్యత అంశాలు మారాయి కాబట్టి.ఏ రంగంలోనైనా బిజీగా ఉంటే వారు కొంత బడలిక తీర్చుకునేందుకు కుటుంబాలతో సహా పర్యటనలకు వెళుతుంటారు. కొంతమంది ఆలయాలను సందర్శిస్తారు. మరికొందరు పర్యాటక ప్రాంతాలకు వెళ్తారు. అలా వెళ్లిన క్రమంలో కొంత ప్రశాంతత లభిస్తుంది అన్నది వాస్తవం. ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయితే కుటుంబంతో గడపకూడదా? ఈ రాష్ట్ర మంత్రి అయితే వ్యక్తిగత పర్యటనలకు వెళ్ళకూడదా? అలానే అన్నట్టు ఉంది మీడియా ప్రవర్తన. మీడియా హౌస్ లో పనిచేసేవారు, అధినేతలు వ్యక్తిగత పర్యటనలకు వెళ్ళరా? అనే ప్రశ్న కూడా వినిపిస్తుంది. దైనందిన జీవితంలో బిజీగా ఉండే ప్రతి ఒక్కరూ ప్రశాంతత కోసం వ్యక్తిగత పర్యటనలకు వెళ్లడం సహజం. దానిని భూతద్దంలో చూపడం మాత్రం అసహజం.

# తమిళనాడులోకి సీబీఐ

చెన్నై, జనవరి 3, (లక్ష్యం న్యూస్ )

బీజేపీ వచ్చే ముందు సీబీఐ, ఐటీ, ఈడీ వస్తాయని కొంత మంది సెటైర్లు వేస్తూ ఉంటారు. తమిళనాడులో ఈడీ, ఐటీ చాలా కాలంగా ఉన్నాయి. తాజాగా సీబీఐ రంగంలోకి దిగింది. మిగతా రెండు డీఎంకే నేతల సంగతి చూసుకుంటే..సీబీఐ మాత్రం విజయ్ ను గురిపెట్టింది. కానీ అది రాజకీయ సమీకరణాల ఆధారంగానే ఉండనుంది.తమిళనాట రాజకీయ అరంగేట్రం చేసిన దళపతి విజయ్‌కు ఆదిలోనే భారీ సవాలు ఎదురవుతోంది. కరూర్ జిల్లాలో సెప్టెంబర్ 2025లో జరిగిన 'టీవీకే' బహిరంగ సభలో చోటుచేసుకున్న తొక్కిసలాట సంఘటనపై సీబీఐ తన విచారణను వేగవంతం చేసింది. ఈ దుర్ఘటనలో సుమారు 41 మంది మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ క్రమంలో ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలను విచారించిన సీబీఐ, త్వరలోనే స్వయంగా విజయ్‌ను కూడా ప్రశ్నించే అవకాశం ఉందన్న వార్తలు తమిళనాట రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయిగత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్ జిల్లాలో విజయ్ నిర్వహించిన భారీ రాజకీయ ర్యాలీలో ఊహించిన దానికంటే ఎక్కువ మంది అభిమానులు తరలివచ్చారు. కేవలం 10 వేల మందికి అనుమతి తీసుకున్న సభకు దాదాపు 25 వేల మందికి పైగా రావడం, సరైన రక్షణ చర్యలు లేకపోవడం వల్లే ఈ భారీ తొక్కిసలాట జరిగిందని పోలీసుల ప్రాథమిక నివేదిక పేర్కొంది. అయితే, ఇది తమ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక అధికార పక్షం చేసిన కుట్ర అని టీవీకే ఆరోపించింది. సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించాలని సుప్రీంకోర్టు స్వయంగా సీబీఐకి అప్పగించిందిఈ కేసులో భాగంగా తాజాగా టీవీకే పార్టీ జనరల్ సెక్రటరీ బస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ నిర్మల్ కుమార్ , కరూర్ జిల్లా కార్యదర్శులను సీబీఐ ఢిల్లీలో మూడు రోజుల పాటు సుదీర్ఘంగా విచారించింది. సభ నిర్వహణలో వైఫల్యాలు, సీసీటీవీ ఫుటేజ్ , వాలంటీర్ల బాధ్యతపై అధికారులు ఆరా తీశారు. అధికారుల వద్ద ఉన్న సమాచారం ప్రకారం, సభకు విజయ్ రావడంలో జరిగిన జాప్యం వల్ల అభిమానులు అసహనానికి లోనై ముందుకు రావడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని భావిస్తున్నారు.విచారణ ముగింపు దశకు చేరుకున్న తరుణంలో, ఈవెంట్ ఆర్గనైజర్‌గా, పార్టీ అధ్యక్షుడిగా విజయ్ బాధ్యతను కూడా సీబీఐ పరిశీలిస్తోంది. పార్టీ నేతల వాంగ్మూలాల ఆధారంగా విజయ్‌కు కూడా సమన్లు జారీ చేసే అవకాశం ఉందనే ఊహాగానాలు గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే విజయ్ రాజకీయ వ్యూహాన్ని బట్టి సీబీఐ చర్యలు ఉంటాయని భావిస్తున్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పెట్టుకున్న విజయ్ ముందు ముందు బీజేపీ గండాన్ని దాటాల్సి ఉంది

# బెజవాడ కోకాపేటగా కానూరు

విజయవాడ, జనవరి 3, (లక్ష్యం న్యూస్ )


విజయవాడ శివారు ప్రాంతాలైన కానూరు, పోరంకి ప్రాంతాలు భవిష్యత్తులో కోకాపేట స్థాయికి ఎదుగుతాయన్న అంచనాలు రియల్ ఎస్టేట్ వర్గాలు వేస్తున్నాయి. కానూరు, పోరంకి, తాడిగడప వంటి ప్రాంతాలు ఇప్పుడు ఇన్వెస్టర్ల హాట్ ఫేవరెట్‌గా మారాయి. రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెరగడం, ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టడంతో ఈ ప్రాంతాల్లో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.త్వరలోనే ఇక్కడ భారీ ఆకాశహర్మ్యాలు, వాణిజ్య సముదాయాలు వెలుస్తాయన్న అంచనాలతో రియల్ ఎస్టేట్ రంగం కొత్త ఉత్సాహంతో కనిపిస్తోంది. ఇలాంటి అంచనాలు రావడానికి ప్రధాన కారణం ఇక్కడి అద్భుతమైన కనెక్టివిటీ. అమరావతి రాజధాని నగరానికి నేరుగా అనుసంధానించేలా నిర్మిస్తున్న వెస్ట్ బైపాస్ రోడ్డు కీలకంగా మారింది. దీనివల్ల విజయవాడ నగరంతో సంబంధం లేకుండా నేరుగా రాజధాని ప్రాంతానికి, అటు గుంటూరుకు చేరుకునే సౌలభ్యం కలగనుంది.కాస్త ఆలస్యం అయినా మరో రెండేళ్లలో గ్రేటర్ విజయవాడ ప్రతిపాదన కూడా కార్యరూపం దాలుస్తుండటంతో, భవిష్యత్తులో ఇక్కడ అత్యున్నత స్థాయి మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని భా?స్తున్నారు. ఈ అంచనాల ఫలితంగానే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ప్రాంతాల్లో ల్యాండ్ డీల్స్ సంఖ్య పెరిగింది. ప్రధాన రోడ్లకు సమీపంలో ఉన్న స్థలాల ధరలు కోట్లలో పలుకుతున్నాయి. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, లగ్జరీ అపార్ట్‌మెంట్‌ల నిర్మాణం ఊపందుకుంది. బహుళ జాతీయ సంస్థలు తమ కార్యాలయాల కోసం ఇక్కడ స్థలాలను అన్వేషిస్తుండటంతో, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా పెద్ద ఎత్తున భూములను సమీకరిస్తున్నారు.

# ఏపీకి ఆర్థిక కష్టాలు

, జనవరి 3, (లక్ష్యం న్యూస్ )

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ కఠినంగా మారుతోందన్న అభిప్రాయం బలపడుతోంది. 2014 జూన్ 2 న రాష్ట్ర విభజన జరిగినప్పటినుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడలేకపోయిందన్నది వాస్తవం. రాజకీయంగా తీవ్రమైన పోటీ ఉండటంతో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీలు అనేక ఉచిత హామీలు ఇస్తూ వచ్చాయి. అదే సమయంలో ఆదాయ వనరులు బలపడకపోవడం రాష్ట్ర ఖజానాపై తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చింది.విభజన సమయంలోనే ఏపీ భారీ రెవెన్యూ లోటుతో ప్రారంభమైంది. కాగ్ నివేదిక ప్రకారం 2014?15 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 24,194 కోట్ల రూపాయల లోటు నమోదైంది. ఆ తర్వాత ఆదాయాన్ని తెచ్చే హైదరాబాద్ వంటి మహానగరం లేకపోవడంతో లోటు క్రమంగా పెరుగుతూ వచ్చింది. సంవత్సరానికోసారి ఆదాయానికి, ఖర్చులకు మధ్య అంతరం పెరిగి చివరకు సాధారణ పరిపాలనా అవసరాలకే రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రెండో దశ జీఎస్టీ సంస్కరణల పేరుతో ఈ ఏడాది అక్టోబర్ నుంచి కొత్త స్లాబులు అమల్లోకి తీసుకొచ్చింది. మధ్యతరగతి, దిగువ తరగతికి ఊరట కలిగించాలన్న ఉద్దేశంతో అనేక వస్తువులను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. దీని వల్ల రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గిపోయింది. ఏపీకి సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లుతుందన్న అంచనాలు అప్పుడే వినిపించాయి. కానీ వాస్తవంగా చూస్తే ఈ ప్రభావం మరింత తీవ్రంగా కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు.గణాంకాలు పరిశీలిస్తే గత ఏడాది అక్టోబర్‌లో జీఎస్టీ ద్వారా రాష్ట్రానికి 2,777 కోట్ల రూపాయలు ఆదాయం రాగా, ఈ ఏడాది అదే నెలలో అది స్పష్టంగా తగ్గింది. అలాగే గత ఏడాది నవంబర్ లో 2,827 కోట్ల రూపాయలు వచ్చిన చోట ఈ ఏడాది నవంబర్‌లో కేవలం 2,697 కోట్ల రూపాయలకే పరిమితమైంది. అంటే సుమారు నాలుగు శాతం కంటే ఎక్కువగా ఆదాయం తగ్గినట్టు లెక్కలు చెబుతున్నాయి.జీఎస్టీ వల్ల రాష్ట్రాలకు వచ్చిన నష్టాన్ని కేంద్రం ఏదో రూపంలో భర్తీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీకి ఈ దెబ్బ ఎక్కువగా తగిలిందని విశ్లేషకులు అంటున్నారు. గత పదకొండేళ్లలో పరిశ్రమలు, సేవారంగం పెద్దగా ఆదాయాన్ని తీసుకురాలేకపోయాయి. ఇప్పటికీ వ్యవసాయ రంగంపైనే ఎక్కువగా ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది.ఇదే సమయంలో ప్రభుత్వంపై ఖర్చుల భారం భారీగా పెరిగింది. సామాజిక పెన్షన్లను నాలుగు వేల రూపాయలకు పెంచి సుమారు 65 లక్షల మందికి చెల్లిస్తున్నారు. ఉచిత బస్సు సౌకర్యం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు అన్నదాతా సుఖీభవ వంటి పథకాలు అమల్లో ఉన్నాయి. వీటితో పాటు ఇతర హామీలు కూడా ఉన్నాయి. ఆదాయం తగ్గి, ఖర్చులు పెరగడంతో అప్పులపై ఆధారపడక తప్పడం లేదు. అమరావతి రాజధాని అభివృద్ధి కోసం కూడా రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. మొత్తం మీద రాష్ట్ర ఆర్థిక స్థితి ఆందోళనకరంగా ఉందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏపీ ఆర్థిక పరిస్థితిని క్రమబద్ధీకరించడానికి ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి..

# కాపు నేతలకు గాలం



**కాకినాడ, జనవరి 3, (లక్ష్యం న్యూస్ )**

ఏపీలో రాజకీయాలు విచిత్రంగా మారుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటినుంచి పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా గెలవాలని భావిస్తోంది. ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచి క్యాష్ చేసుకోవాలని చూస్తోంది. సామాజిక వర్గాలను తెరపైకి తెచ్చి మరోసారి విజయం అందుకోవాలని భావిస్తోంది. కానీ అది అంత సులువుగా దక్కేలా లేదు. ఎందుకంటే 2014 నుంచి 2024 వరకు వైసిపి చేపట్టిన ఈ ఫార్ములా ఆ పార్టీకి వర్కౌట్ అయింది. కానీ ఇప్పుడు ఎంత మాత్రం అది సాధ్యమయ్యే అవకాశం లేదు. కుల సమీకరణల ద్వారా రాజకీయం చేస్తామంటే కుదిరే పని కూడా కాదు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ను దృష్టిలో పెట్టుకొని కాపు సామాజిక వర్గంపై జగన్మోహన్ రెడ్డి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గతం మాదిరిగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అనే నినాదం పక్కకు వెళ్లిపోయినట్లు సమాచారం.వాస్తవానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంక్ అనేది రెడ్డి సామాజిక వర్గంతో పాటు ఎస్సీ సామాజిక వర్గాలే ఉండేవి. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడడానికి కారణం ఆ రెండు సామాజిక వర్గాలు మాత్రమే. రాయలసీమలో రెడ్డి సామాజిక వర్గ ప్రాబల్యం ఉన్న ప్రాంతం కావడంతో అక్కడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడగలిగింది. ఎస్సీలతో పాటు ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో గెలవగలిగింది వైయస్సార్ కాంగ్రెస్. అయితే 2019 ఎన్నికల్లో ఆ రెండు సామాజిక వర్గాలు స్టాండ్ అయ్యాయి. ఆపై మిగతా సామాజిక వర్గాలు సహకరించాయి. దీంతో అంతులేని, అద్భుత విజయం సొంతం చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ 2024 ఎన్నికలు వచ్చేసరికి బీసీ నామస్మరణ చేశారు జగన్మోహన్ రెడ్డి. ఎలాగూ సంప్రదాయ ఓటు బ్యాంకు ఉంటుందని భావించి అలా చేశారు. కానీ రాజకీయంతో పాటు ఆర్థికంగా ఏమాత్రం సహకారం అందకపోవడంతో రెడ్డి సామాజిక వర్గం మౌనం దాల్చింది. ఎస్సీ సామాజిక వర్గ ఓట్లు చీలిపోయి దారుణ పరాజయం ఎదురైంది.ఇప్పుడు కూడా కుల సమీకరణల ద్వారా రాజకీయాలు చేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. పవన్ కళ్యాణ్ వెంట కాపు సామాజిక వర్గం ఉందన్న ఆలోచనతో ముద్రగడ పద్మనాభం, చేగొండి హరి రామ జోగయ్య, వంగవీటి మోహన్ రంగా వంటి కుటుంబాలను ఆకర్షించాలని చూస్తున్నారు. ఇప్పటికే ముద్రగడ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంది. చేగొండి హరి రామ జోగయ్య వైసీపీకి అనుకూలంగా పావులు కదుపుతున్నారు. వంగవీటి మోహన్ రంగా కుమార్తె ఆశ కిరణ్ ను వైసీపీలోకి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పేరు మోసిన కుటుంబాలు వైసీపీలోకి వస్తే చాలదు. క్షేత్రస్థాయిలో కాపు సామాజిక వర్గంలో ఆశలు చిగురించే ప్రయత్నాలు జరగాలి. వారి సమస్యల పట్ల జగన్మోహన్ రెడ్డి స్పందించాలి. అంతేతప్ప ప్రముఖుల కుటుంబాలను కాపుల్లో చేర్చితే ఎంత మాత్రం వర్కౌట్ కాదు. 2014లో టిడిపి గెలిచిన తర్వాత ముద్రగడ పద్మనాభం కాపు రిజర్వేషన్ ఉద్యమం లేవనెత్తారు. ఆ సమయంలో కాపులు టిడిపి పట్ల ఆగ్రహంతో ఉండేవారు. అలా వారు వైసిపి వైపు వెళ్లారు. కానీ ఆ పోరాటం చేసిన ముద్రగడ పద్మనాభం 2024 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. కానీ ఆ పార్టీని నమ్మలేదు కాపులు. ఇప్పుడు కూడా కాపు ప్రముఖులను నమ్ముకుంటే కంటే.. కాపుల కోసం చేసే ప్రయత్నాలతో పాటు ప్రకటనలు, పోరాటాల వారికి ఆకట్టుకునేలా చేస్తాయి. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO